Reg. No. M. 3152

18-2-49 శుక్రవారము

కాంగ్రెస్ జోక్యం అన్యాయం

ESTD 1920

జమీన్ రైతు

2 అణా

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20	సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు	సంచిక 7



రివెన్యూ మంత్రి సీతారామరెడ్డి

శ్రీ వెంకటాద్రిపుగారి రాజీనామా కారణంగా ఖాళీగా వున్న రివె న్యూశాఖ యీ 15 తేదినుంచి పారి శ్రామిక మంత్రి శ్రీ హరిహర్ సీతా రామరెడ్డిగారికి మార్పు చేయబడింది.

లోకాభిరామాయణం

* * * చండి జగన్నాధం * * *

మగవారి నమ్మరాదోయి అని సినిమాపా టలు పాడుకుని మురుసుకోవడం, మనసులోన ఏడుసుకోవడం, స్త్రీ నైజపుడు కర్తవ్య శౌర్యం ఐక్యదం తప్ప, విశేషించి విప్లవమార్గాన్ని అడ వారు అనుసరించలేదు. ఇప్పుడో? అంతా తారు మారైపోయింది. ఇంతవరకు ఆ దుర్మార్గపు చట్టం వల్ల జరిగిందంటే నమ్మండి! కలమా, కత్తియా, ఏది బలవత్తరమైనది అని బడిపిల్లల చర్చలలో వాగ్వాదం జరగడమే ఎరుగుదుము కాని కలంపో టులో ఇంతశక్తివున్నదని పురుషపుంగవులెన్నడూ భావించలేదు. ఊహాతీతమైన శక్తి కలంపోటులో వున్నది. బాహంలో బలం, గుండెలో ధైర్యం కలిగి అధివారి కలంపోటు ప్రయోగిస్తే దానికి తిరుగులేదు. పురుష ప్రపంచంలో, పురుషు ల సభలలో, ఆయుదు నిముషముల చర్చకూడాలేకుం డా కత్తిలేక కదారిలేక, భారతమహిళాలోకం మహత్తర విజయాన్ని సాధించింది.

ఎక్కువకాలంగా ప్రవర్తించలేని మగధీరులింకెమి చటు 'ఆడవారి నమ్మరాదో సోదరా' అని పాడు కోవలసినదే. గత్యంతరంలేదు. ఇదేమిటండీ, ఈ చట్టం తెలియనివాండ్లకు చెప్పుతున్నరా అని పురు షోత్తముల సంఘసభలలో విషమప్రశ్నల పరం పర బయలుదేరింది. ఇన్నాళ్లూ గుడ్డిసమాజం అన్యాయంగా, పక్షపాతంగా ప్రవర్తించినందుకు ఏమంటారు? తెలిసినవాండ్లే చట్టంద్వారా క్రమ శిక్షణపొందగల్గితే, తెలియనివాండ్లు నేర్చుకో వలసిన పనిలేదు. చట్టం ఎవరికీ ఏమి చెప్పదు. సమాజంలోని వెడవడికలకే మార్పు వస్తుంది.

ఇంతకూ అసలు విషయం ఏమిటి అంటారా? ఏమిలేదు- అన్యకాంతను ఏలుకునే భర్తకద్దు మనో శక్తిపొందక పాక్కు-గాక, 'అతని తో కాపురం చేయ నిరాకరించేహక్కు-కూడా భార్యకు వుండని చట్టంచేశారు. ఇందులో భయపడవలసిన విషయం ఏమున్నది? అన్యకాంతను చేపడితే, తనభార్య తనలో వుండదనే సంగతి గాఢంగాతెలిస్తే, పురుషుడు సాధారణంగా ఇతరతాద్ప్రవృత్తి మర లడు. అసలుఈ విషయంలో అమిత సహనంగల ధర్మపత్నులలో దీర్ఘంనించింది. గనకనే ఇంతకా లం పురుషుని ద్వంద్వనీతి సాగింది. సాధార ణంగా వివాహితులు సహనశీలం గలవారైనక, ఇంకాకొన్ని తరములవరకు మన సంసారిక జీవ నంలో ఇట్టి ద్వంద్వ పరిపాలన సాగుతూనే వుంటుంది. సమాజంయొక్క అంతరాత్మలో కద లిక వచ్చినప్పుడు, వాస్తవిక పరిణామం సమా జపు నడవడిలో సంభవం. ఢిల్లీనగరంలో ప్రతి ప్రతినిధుల శాసనసభ ఆమోదించిన ఈచట్టం సం ఘంలోని తలకత్తిని తేల్చుకున్నది. సాంఘిక న్యాయం అనే విషయం ఒక్కటున్నది- ప్రస్తుతం పట్టు కొంతవరకే, దేశాల స్వాతంత్ర్యంతరానే సంఘంలో స్త్రీపురుష అవిభాజ్యం- అనే భాగ్యం కల్గింది.

ఇంకా ఎన్నో అన్యాయాలూ, అత్యాచా రాలు సంఘంలో అన్నేపనులేకుండా నిత్యంజరు గుతున్నవి. వాటిపైకి దండెత్తడానికి ఈభాగ్యం ఉపకరించగలదని ఆశిస్తున్నాము.

• • •

అయ్యా, ఆదాయం ఆదాయమే- దేవా దాయమైనా, ధర్మాదాయమైనా. హిందువులే కానీయండి, మస్లిములే కానీయండి మరేమతం వారే కానీయండి- వీరంతా తమ సాంఘికజీవ నంలో ఒక ముఖ్యభాగాన్ని పై ఆదాయాలు గల్గిన సంస్థలద్వారా పెంచి పోషిస్తున్నారు. ఆ పెంపకం, పోషణ క్రమంగా వున్నదా లేదా అని మతాతీతమైన మన ప్రభుత్వం పరి శీలించకపోతే, పురాణ వ్యవస్థకు ఆటపట్టులైన ఈసంస్థలు సంస్థానాలై, రాజ్యాలై, సర్కా రుకు ప్రతిసర్కారులై ఒకప్పుడు ముందుకు నడిచే సంఘాన్ని అటుంకించగలవు. అంతేగాక ఆసం స్థలవల్ల బ్రతికే జనములకంతా న్యాయం జరుగు తున్నదా లేదా? ఆ ఎస్టేట్లలోని రైతుల కష్ట సుఖాలెట్టివి? అని విచారించవలసిన కర్తవ్యం మనది. మనపేలంటే మనసర్కార్. ఈ ప్రభు త్వాన్ని పాలించే ఈనాటివారిలో దోషం వుంటే, దానికి విరుగుడు వేరేచోట వేయండి- దాని అసలు సర్కారుకే ఈజోక్యం అనవసరం అని వారించడం సబబుగా లేదని మాతాత్పర్యం.

• • •

బర్మాలో రైతులకు భూములివ్వగా పనిం, కవులుదార్ల హక్కులను నిర్ణయించేచట్టం అమల చేస్తారట. తాత్కాలికంగానే ఈ అప్పుచెల్లవుం టుందట. ఇది శాశ్వతమైతే మనవాటు వర్తిల్లి ఆనాటువెలసిన నాటు కోటీశ్వరులకు పరమా నందం. బర్మా రైతుకడుపు భగ్గునమండుతుంది. ఈ పాపాలకు సైరవ్వడు తన రాష్ట్రపతి.

అసలా లాగడ తెలంగి అంటే కూలీ అని భావించేరంగం (రంగూన్=బర్మా)లో ఇప్పుడు ఇండియా అంటే 'హాట్కోటీ-హానోటువట్ట' అని సాధారణ బర్మీయుడు అనుకుంటాడు. ఇది

—కొనగ 12 పేజీలో.

సమ్మెనోటీసివ్వడం అనాలోచితం



కలకత్తాలో సమావేశమైన కమ్యూనిష్టు పలుకుబడి రైల్వేయూనియన్ల సమావేశ సమ్మెనిర్ణయాన్ని, ఆలిండియా రైల్వేమెన్ ఫెడరేషన్ అధ్యక్షుడు, సోషలిస్టు నాయ కుడు జైప్రకాశ్ విమర్శిస్తూ, ఫెడరేషన్ కు, ప్రభుత్వానికి మధ్యజరిగిన రాయబారం లలో ఫెడరేషన్ తెలియజేసిన 10 వాంఛ లాలను ప్రభుత్వంఆమోదించి, పౌరహక్కుల శాసించ అంగీకరించిందని, యిలాటివే ఇంక కొన్నికూడా మంజూరుచేసిందని, అందు వల్ల ప్రస్తుతం సమ్మెనోటీసివ్వడం అనుచిత మన్నారు.

కమ్యూనిష్టులను విమర్శిస్తూ "జాతీయ జీవనంలోని అన్నిరంగాలలో పంక్తిభేదం కలిగించి, కల్లోలాన్ని లేవతీసుందనీ అవి యూలోని ఏదిత్ నాలలో కేవల కమ్యూని స్టుహత్యలు అనుసరిస్తున్నవిధానం. కేవ లం భారతదేశంలోజరిగే తెందులూనా లేదో" న్యాయమబోతున్నారు.

రైతు సేవకులకు - వేరుశనగ ఉత్పత్తిదార్లకు మంచిఅవకాశము:

రైతుసోదరులారా!

వేరుశనగపండించు రైతులకు సేవచేయుటకే ను ఆల్ ఇండియా గ్రౌండ్ నట్టు సిండికేటు స్థాపించబడినది. ఇది కో-ఆపరేటివ్ పద్ధతుల మీద నడుపబడు సంస్థఅయివున్నది. రైతులు తమపంటను అమ్ముకొనుటలో మధ్యదళారులను తొలగించి లాభమంతయు రైతులకుచేర్చుటయే దీని ఆశయము. రెండు యకరములు వేరుశనగ సాగుచేయు ప్రతిరైతు ఇందులో చేరవచ్చును. షేరువిలువ పదిరూపాయలు. దీనిలో చేరిన రైతులు కావలసినంతలు విత్తనములను విదేశము లలో హెచ్చుధరకు విక్రయించుకొని లాభము పొందవచ్చును.

వేరుశనగ కాయలనుండి విత్తనములు తీయు టకు పిండికేటువారు శ్రీ కృష్ణా డికార్టికేటరు (చేతివిసురు)కనిపెట్టినారు. దీనిఖరీదు రు 108 లు బరువు ఒక్కమణుగు. పేరువాళ్లకు మాత్రమే ఇది సప్లయిచేయబడును. దీనిద్వారా ఇరువురు బాలుర, ఒక స్త్రీ రోజుకు 8 గంటలు పనిచేసి అరుబస్తాల విత్తనములు తయారుచేయవచ్చును. ఈ విత్తనములు భూమిలో చల్లుటకువాద ఉప యోగించునంత బాగుగాను పుష్కలముగాను వుం డును. పవరుమిషనుకంటే దీనిద్వారా పదిహేను పెర్సెంటు ఎక్కువ విత్తనములువచ్చును. శాస్త్ర మైన ఎక్కువ చమురుకూడా నిచ్చును. ఈ కారణమువలననే విదేశములలో డికార్టికేటరు ద్వారా తీసినవిత్తనములకు "సిండికేటుసర్టిఫికెట్" అను ప్రత్యేకతవచ్చినది. వెల అధికంగాఇచ్చెదరు మా 'డికార్టికేటరు' పనిచేయుటను చూచ్చు, మా స్కీములను చూచ్చు మా రైతుసేవను చూచ్చు కాంగ్రెసునాయకులు, ప్రధానమంత్రులు, విద్యా ధికులైన భూస్వాములు, వ్యవసాయ డిపార్టు మెంటు అధికారులు ప్రశంసించి యోగ్యతా పత్రములనిచ్చియున్నారు.

ఆంధ్రదేశములో వేరుశనగపండించే ప్రతి ముఖ్య ప్రతితాలూకాకు ఒక సబ్ ఆర్గనైజరు కావలెను. జీతము, కమీషను, టి. ఏ. లు ఇవ్వబడును. రైతుసేవకులకు ప్రాముఖ్యము ఇవ్వబడును.

—పూర్తివివరములకు వ్రాయండి—

కరవది శేషగిరిరావు,

ఫీల్డ్ఆర్గనైజర్, "FOS"

All India Groundnut Syndicate

(Fort - BOMBAY)

(P. O.) పోటూరు - నెల్లూరుజిల్లా.

ఇనాం గ్రామాల (ఎస్టేట్ల)కు సంబంధించిన చట్ట భాగములు

1908 సంవత్సరంలో శాసనరూపము పొందిన 1908 మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టు 1 లో యినాం గ్రామ ఎస్టేటు యీ క్రింది విధంగా నిర్వచించబడినది.

సెక్షన్ 3, క్లాజు 2 (డి):- "కుడివారం హక్కు లేకుండా, భూమిశిస్తు వసూలు హక్కు మాత్రం యినాం గ్రామముపై మంజూరు చేయబడివుండి, అది బ్రిటిష్ ప్రభుత్వంచే గుర్తింపబడినగాని, ధృవపరుపబడిన గ్రామముగాని, గ్రామములోని భాగముగాని"

పాతచట్టంలోని సెక్షన్ 3 క్లాజు, 2 (డి) కి బదులుగా 1934 సంవత్సరం మద్రాసు ఎస్టేటు ల్యాండు సవరణ చట్టం 8 ప్రకారము యీ క్రింది విధముగా మార్చబడినది.

సెక్షన్ 3, క్లాజు 2 (డి):- "కుడివారం హక్కు లేని ఒకవ్యక్తికి, ఒక యినాములో కుడివారంహక్కు లేకుండా భూమిశిస్తు వసూలు మాత్రము మంజూరు చేయబడివుండి బ్రిటిష్ ప్రభుత్వంచే గుర్తింపబడినగాని, ధృవపరుపబడినగాని వున్న గ్రామము"

27-10-36 తేదీన అంగీకారము పొందిన, మద్రాసు ఎస్టేటు ల్యాండ్ ఆక్టు మూడవ సవరణ 18 ప్రకారము సెక్షన్ 3, క్లాజు 2 (డి) యీ క్రింది విధముగా నిర్వచింపబడినది.

సెక్షన్ 3, క్లాజు 2 (డి) :- "మంజూరయిన ఏయినాం గ్రామమైనా బ్రిటిష ప్రభుత్వంచే గుర్తింపబడినగాని, ధృవపరచబడినగానివుండి, మంజూరు తర్వాత దానంపొందిన వారిమధ్యగాని, వారివారసుల మధ్యగాని విభాగితమైవున్నను"

1936 సవరణమూలంగా పాతచట్టానికి యీ క్రింద సమాచుపరచిన 23 సెక్షన్ చేర్చబడినది.

"సెక్షన్ 23:- ఏదైనా దావాలోగాని, ఏయితర వ్యవహారములోగాని, ఒక యినాంగ్రామమునుండి వేరుచేయబడిన భాగంగాని, 1936 మద్రాసు ల్యాండు ఆక్టు మూడవ సవరణచట్టము ప్రారంభించక ముందున్న ప్రకారము ఎస్టేటు అవునా, కాదాయని నిర్ణయించవలసి వచ్చినఎడల వ్యతిరేకము రూపించువరకు అట్టిగ్రామముగాని, వేరుచేయబడిన భాగముగాని ఎస్టేటుగానే భావించవలెను" 1936 సంవత్సరపు సవరణచట్టము అమలుకు వచ్చినతర్వాత రెండుసంవత్సరాల కాలపరిమితితో స్థాపించబడ్డ ప్రత్యేక ట్రిబ్యునల్సులో భూస్వాములు తమ కుడివారంహక్కు ఏర్పరచుకొనుటకు 1936 లో 185 A సెక్షను కూడా యీ చట్టమునకు చేర్చబడినది. ఈ ట్రిబ్యునల్సు తీర్పు తుదితీర్పుగా వుండును. ఒక సంవత్సరపు శిస్తు చెల్లించి యినాందారుకున్న కుడివారంహక్కును రైతు పొందవచ్చును. (సెక్షన్ 185 B)

1938 సంవత్సరపు ఎస్టేట్ ల్యాండ్ ఆక్టుసవరణ చట్టప్రకారము యీ ట్రిబ్యునల్సు కాలపరిమితి మరొక సంవత్సరము పొడిగింపబడినది.

1936 సవరణ చట్టప్రకారము, 1-11-33 నుండి యినాందారులు తమ సర్వహక్కులు కోల్పోయిరి. రెండువరముల యినాములు ఎస్టేటు క్రింద నిర్వచింపబడినవి. హోల్ ఇనాంగ్రామములో సాగయ్యే అన్నిభూములకు, అంతకుముందు వున్నా లేకపోయినా 30-6-34 నుండి అనగా 1934 చట్టం VIII అమలుకు వచ్చిన తేదినుండి జిరాయితీ హక్కు ఏర్పడినది. ఇందువల్ల యినాందార్లు 1-1-33 నుండి తమకున్న హక్కులన్నిటిని పోగొట్టుకొన్నారు.

మద్రాసురాష్ట్రం ఇనాంకమీషనర్, ఇనాం దార్లకిచ్చిన ఇనాంహక్కు పత్రములలో వాడిన కొన్నిమాటలకు సందేహాలేమీ ఏర్పడకుండా, వాటి సరియైనఅర్థము, ఉద్దేశ్యము తెలియజేయుటకున్నూ, 1866 మద్రాసుఆక్టు IV కు సరియైన వుద్దేశ్యము, అర్థము స్పష్టపరచుటకు ఈ చట్టము.

మద్రాసు రాష్ట్రంలోని యినాంభూముల తీర్పుకు, సెటిల్మెంటుకు 1859 సంవత్సరంలో స్థానిక ప్రభుత్వంచే అంగీకరింపబడి, తే 4-10-1859 ది ఫోర్టు సెంట్ జార్జి గజిట్‌లో ప్రకటింపబడ్డనియమ్ముల ప్రకారం, యినాంకమీషనరు యినాందార్లకు వారి యినాంహక్కు పత్రములను ప్రభుత్వ నిర్ణయపారములలో పూర్తిచేసి యివ్వవలసియుండెనున్నూ; అట్లు తయారుచేసిన హక్కు పత్రములు చాలావాటిలో యివ్వవలసిన హక్కులకంటెగాని, చట్టరీత్యా రావలసిన హక్కులకంటె ఎక్కువహక్కులు యిచ్చివున్నందునన్నూ; ఇనాములు నిర్వచిపంబడి, ఏర్పాటు చేయబడినతో ఆభూములలో యితరులకున్న హక్కు భుక్తముల భిన్నపరచువిధంగా టైటిల్ డీడ్సులోని నిబంధనలు కూర్చబడి వుండునని తెలంపుతోను, ఇనాందార్లు, యినాంభూములకు సంబంధించినంతవరకు ప్రభుత్వ టాక్సుఫ్రీ గా, ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తుగాని, టాక్సుగాని తీసుకొను హక్కుగలిగివుండి, భూములపై హక్కు లేకుండావుండు సందర్భములలో టైటిల్ డీడ్సులో వుపయోగింపబడ్డ పదముల అర్థము, ఆశయముల విషయంలోవున్న అనుమానాలను నివృత్తిగావించవలసిన అవసరం ఏర్పడినందునను; ఇనాములకు అనువర్తించని భావంలో ఇనాములకు సంబంధించి భూమి, భూములు అనుపదములు 1866 సంవత్సరపు మద్రాసు IV ఆక్టులో వుపయోగింపబడినందునను; అందువల్ల ఆచట్టంలో అలాటిపదాల అర్థమును, వుద్దేశమును వివరించవలసిన అవసరం ఏర్పడింది. అది యీవిధంగా చట్టం రూపొందింది.

శ్రీ పి. రామిరెడ్డిగారు
ఎం. ఏ. బి. ఎల్. అడ్వకేటు.
మద్రాసు.

ఇనాందారులో ఏయినాందారుకుగాని యివ్వబడియున్న టైటిల్ డీడ్సులో చెప్పబడియున్న విషయములేవియూ సదరు టైటిల్ డీడ్సులో చేరియున్న భూములలో వుండుకొన్న రైతులయొక్క ఏ హక్కునుగాని, ఎంతమాత్రమును తగ్గింపుగాని పరిమితిగాని చేయుచున్నట్లుగా భావింపబడదు. అందులో చెప్పబడియున్న సంగతులు ఇనాందారుకు తప్ప మరెవ్వరిని ఒప్పగించవు. మద్రాసు 1862 సంవత్సరం IV వ ఆక్టులోగాని, 1866 సంవత్సరపు IV వ ఆక్టులోగాని, చెప్పబడినయున్న విషయాలేవియు ఇనాందారుకు ఇనాం భూములయందు ఇతరత్రా లేనిహక్కులను వున్నవనుటకు వుపయోగింపరాదు.

అనుకూలమైన తీర్పులు

దానగ్రహీత కొంతభూమియందు కుడివారం హక్కుకలిగి వున్నంతమాత్రంచేత ఆ ఇనాంగ్రామము ఎస్టేటుగావుండకపోదు. 30 M. L. J. 249-3. L. W. 196-321 C 722చూడండి-

కుడివారంహక్కు, భూములచేయు రైతులయందే వుండివుండిన అది ఎస్టేట్లు నిర్వచనంక్రిందకు వచ్చును. 40 M. 389-32 M. L. J. 333-5 L. W 789-40 I. C. 975, మరియు 26 M. L. J. 585-38 M. 891-24 I. C. 224; 43 M. 166. చూడండి.

ఒక అగ్రహారము ఎస్టేటుఅగునా, కాదా అనువిషయము, అదిలో భూమిశిస్తుమాత్రం దానమివ్వబడినదా లేక, రెండువారములు దానములో యివ్వబడ్డదా అనేదానిపై ఆధారపడివుండును. I. B. R. 52, 20 L. W. 549-A. I. R. 1925 మద్రాసు 275 చూడండి.

శ్రోత్రియం ఎస్టేటు అగునా కాదాఅని తెలుసుకొనుటకు 36 M. L. J. 169-23 I. C. 118-I. L. W. 41 చూడదగును.

1948 ఎస్టేట్ల రద్దు చట్టము


సెక్షన్ 1 (3):- 1936 సంవత్సరం మద్రాసు ఎస్టేట్లు మూడవ సవరణ చట్టప్రకారము ఎస్టేట్లయిన యినాం గ్రామములకుతప్ప, 1908 మద్రాసు ఎస్టేటు ల్యాండు ఆక్టు 3వ సెక్షన్ 2వ క్లాజులో చెప్పబడిన అన్నిఎస్టేట్లకు వర్తించును.

సెక్షన్ 2 (7):- ఇనాం ఎస్టేటనగా 1908 మద్రాసు ఎస్టేటు ల్యాండాక్టు 3 వ సెక్షన్ 2 (డి) క్లాజులో చెప్పబడిన ఎస్టేటు. 1936 మద్రాసు ఎస్టేటు ల్యాండు మూడవ సవరణచట్ట ప్రకారము ఎస్టేటయిన యినాం గ్రామములకు వర్తించదు.

సెక్షన్ 9:- ఇనాం గ్రామములు ఎస్టేటు అవునా కాదాఅను విషయము సెటిల్మెంటు ఆఫీసరుచే నిర్ణయించబడును. అతనితీర్పుపై ట్రిబ్యూనల్ కు అప్పీలుచేయ వీలుండును. (7) వ్యతిరేకత రూపించేవరకు స్పెషల్ ఆఫీసరుగాని, ట్రిబ్యూనల్ గాని యినాం గ్రామము యినాం ఎస్టేటనే భావించవచ్చును.

ప్రస్తుతపు ఎస్టేట్ల రద్దుచట్టమునుండి తప్పించుకొను యినాంగ్రామములు ఏవనగా, ఏగ్రామములలో యినాందార్లకు రెండు వారముల హక్కు గలదో ఆగ్రామములు. అంటే గ్రామంలో శిస్తువసూలు చేయడం, తన స్వంతభూములే గాక, గ్రామంలోని అన్నిభూములను సాగుచేసుకొనుటకు జిరాయితీహక్కు అన్నమాట. ఇలాటి యినాములు చాలాకొద్దిగా వున్నవి. 1936 లో ఒక స్పెషల్ ట్రిబ్యూనల్ ఏర్పరచి, తమకు కుడివారంహక్కుంటే రుజువుపరచుటకు యినాందార్లకు అవకాశం కల్పించబడింది. ఈ ట్రిబ్యూనల్ మూడు సంవత్సరము లుండినది. చెక్కుమంది యినాందారులు యీ ట్రిబ్యూనల్సుకు దావాలుచేసిరి. కాని నూటికి యిద్దరు మాత్రం తమ కుడివారంహక్కును రుజువుపరచుకొనగలిగిరి. 9 సెక్షన్ ప్రకారము యిప్పుడేర్పడే ట్రిబ్యూనల్ సెటిల్మెంట్ ఆఫీసువద్ద ఆ రికార్డు లన్నియు పనికివచ్చును. ఇప్పుడు యినాందారులు తమ కుడివారంహక్కును రుజువుపరచుకొననిఎడల వారికి అట్టిహక్కు లేదనే భావించబడును. ఇనాందారు కీనిషుప్రక్రమించేఎడల, ఆయా రైతులు వారి వాదమును చెప్పుకొనవలసివుండును. అవిధంగా చెప్పుకొననిఎడల తప్పు కేసినవారగుదురు.

రివిన్యూమంత్రి వ్యాఖ్యానముచేసినట్లు, రెండు వరముల యినాములను రద్దుచేయుటకు బిల్లును 1949 లో తీసుకొరాబడును.



ఎక్కాలు పుస్తకాలు హోల్ సేల్ డీలర్లకు సలీసుగాయిస్తాము వెంటనే వ్రాయండి. మేనేజరు - జమీన్‌రైతు–నెల్లూరు.

In the Court of the District Judge, NELLORE

A. S. No. 280 of 48

Bhavanasi Periah —Appellant
Bandaram Gopal —Respondent

The appellant filed the appeal for recovery of Rs. 1111—7—8 from the respondent attacking the decree of the Principal District Munisiff Nellore in O. S. 116/47. The appeal stands posted to 24-2-49. If the respondent does not appear on that date by 11 a. m. the appeal will be disposed of ex-parte

M. SEETHAPATHY RAO,
Pleader.



జనవరి 26 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రభుత్వ భవనంలో గవర్నరు జనరల్ రాజగోపాలాచారి మంత్రులు, విదేశరాయబారులు, యితర పెద్దలతో సన్మానసభ జేసిరి. సర్దార్ పటేలు, రాజాజీలు వైసిస్ రాయబారి డాక్టర్‌లో దంపతులకు స్వాగతమిస్తున్నారు.

పల్లెటూళ్లలో రైతు. కూలీసమస్య శాశ్వత పరిష్కారానికి సమిష్టి వ్యవసాయపద్ధతే మార్గం

కాలంమారిపోయింది. చుట్టుపక్క దేశాల్లో కమ్యూనిజం ప్రాకిపోయింది. మన సరిహద్దుల్లో తొంగిచూస్తున్నది. బర్మా-పాకిస్థాన్ సరిహద్దుల్లో కమ్యూనిస్టుల ప్రవేశయత్నం, పాకిస్థాన్ నిరోధ కృషి దినదినం హెచ్చుతున్నది. హైదరాబాదులో సుమారు 8 తాలూకాలు, 800 గ్రామాలదాకా యీనాటికీ కమ్యూనిస్టులచేతుల్లోవున్నవి. ఇంకా ప్రతిచోటా యీగోల ప్రారంభమైయున్నది.

కమ్యూనిజం వ్యాప్తిగాకుండా చెయ్యాలంటే కేవలం పోలీసుల తుపాకులమీద ఆధారపడలాభం లేదు. ప్రజలలో కమ్యూనిజం వ్యాప్తిగాకుండ చేయడానికి అవసరమైనమార్గాల నన్వేషించవలసి యున్నది. సామాన్యజనంలో అసంతృప్తి ప్రబలిపోయింది. దీనికికారణం: మనలో సామాజిక దృష్టి నశించడం. వ్యక్తిత్వంప్రబలి తనకుటుంబంతప్ప తక్కినవారిమాట యెత్తుకోకపోవడం. పూర్వం పల్లెటూళ్లలో సామాజికదృష్టి వుండుటవల్లనే ఐకమత్యంకలిగి అందరు ఏకంగా వుండి స్వయంపోషకంగా జీవించగలిగారు. ఆ నాడు పట్నవాసాల్లో ఫ్యాక్టరీలులేవు. మిల్లు కూలీలులేరు. ఈనాడో పట్నవాసాల్లో మిల్లు కూలీల వుపద్రవం, పల్లెటూళ్లలో వ్యవసాయ కూలీలప్రమాదం హెచ్చిపోయింది.

నేటికంటెను కేవలం దూరదృష్టితో ఎక్కువగా వలసివున్నది. పల్లెటూళ్లలోని రైతు, వ్యవసాయ కూలీలదృష్టిని ఏకంచేసి యిరువురిని సమ్మేళన పరచవలెను. అట్లానే మిల్లుకూలీలను, యజమానుల నేకదృక్పథానికి తీసుకురావలెను. ఇవి రెండూ చేయలేకపోతే కమ్యూనిజాన్ని ఏవిధంగానూ అరికట్టలేము.

పల్లెటూళ్లలో పూర్వం గ్రామస్వరాజ్యమనుభవిస్తుండినారంటే దానికొకటే కారణం. వున్నభూమిని అందరుకలసి సమిష్టిగా వ్యవసాయముచేసినగాని యీ ఐక్యతకుదరదు. పూర్వం భూములు ఎక్కువ, జనాభా తక్కువవుండినది. మనుష్యులు దొరకడేంత దుర్లభమైంది. అప్పుడు జాయింటుకుటుంబాలు, జాయింటువ్యవసాయంతో పల్లెటూరిప్రజల యొక్క దృక్పథమంతా యేకంచేయ గలిగారు. ఈనాడు వ్యవసాయక్షేత్రాలు పెరగలేదు. కాని జనాభా పెరిగిపోయింది. బ్రిటిషుప్రభుత్వం అడుగు పెట్టిన తర్వాత ఋణభారాలు, శిస్తులభారాలు, కరువుకాటకాలు ఎదుర్కోవడం, సమిష్టి వ్యవసాయంపోయి వ్యష్టివ్యవసాయం రావడం మొదలైన కారణాలతో రైతులు వున్నభూములను కోల్పోయి, వ్యవసాయకూలీలసంఖ్య హెచ్చుపెరిగి పోయింది. భూములన్నీ కొద్దిమందిచేతులలోకి రావడం తటస్థించింది. దీన్నిపాలించే బ్రిటిషుప్రభుత్వ పద్ధతివల్ల రానురాను ఐకమత్యంచెడిపోయి, యీర్ష్యలు పెరిగి కరువుకాటకాలు హెచ్చిపోయి, కూడు-గుడ్డకు దూరమైనకారణంతో ధనిక-పేద తత్వాలు వాటి ద్వారా పెరిగిపోయినవి.

కావున యిప్పుడు పల్లెటూళ్లలో రైతులను, కూలీలను ఏకంచేసే మార్గాన్నన్వేషించవలసి వున్నది. దానికొకటే పద్ధతి గోచరిస్తున్నది. భూములను రైతులకు గరిష్టపరిమాణాన్ని నిర్ణయించి, అంతకుమైనవున్న భూములన్నిటిని తీసుకొని, రైతుల స్వాధీనములోవున్న భూములనూ, యీపూడదీసిన భూములను, యింకా బంజరుగా వున్న ప్రభుత్వ భూములనుకలిపి గ్రామంలోని రైతుకూలీలను ఏకంచేసి కోఆపరేటివ్ పద్ధతిమీద సమిష్టి వ్యవసాయమును సాగించి పండినపంటలో నుంచి శిస్తునిమిత్తం కొంతకేటాయించి, తక్కినదానిలో గ్రామ సమిష్టి క్షేమాభ్యుదయానికి కొంత ప్రత్యేకించి, మిగిలినదానిలో పట్టాదారుడు ఏదో ఒకవంతు ధాన్యాన్నియిచ్చి, మిగిలిన ధాన్యాన్నంతా వ్యవసాయంచేసిన కూలీలు, రైతులు అందరు సమానంగా పంచుకోవలెను. అయితే గరిష్టపరిమాణాన్ని మించి రైతులవద్ద నుండి తీసుకొన్న భూములలోను, ప్రభుత్వపు బంజరు భూములలోను ఫలింపచేసే ధాన్యాన్ని మాత్రం పట్టాదారుకు పంచివ్వనవసరంలేదు. అది కేవలం కూలీలకు మాత్రమే పంచిపెట్టవలెను. గ్రామానికి ఐగురు పంచాయితీలను నిర్ణయించి వారి అధ్వర్యాననే సమిష్టి వ్యవసాన్ని నాలుగు గాని, ఎనిమిదిగాని వుపఖండాలుగా విభాగించి, వ్యవసాయం చేయించవలెను.

కూలీలకు కోఆపరేటివ్ సంఘంద్వారా వ్యవసాయపు పశువులను కొనిపెట్టవలెను. గ్రామంలో వ్యవసాయానికి, పాడికి అవసరమైన పశువులకు తగినంత సమిష్టిదొడ్లుండవలెను. అట్లే ఆగ్రామానికి అవసరమయ్యే కూరలు, కాయధాన్యాలు వగైరాల నిమిత్తం కొంత మెరకభూమి వుండవలెను. అందరి పశువులు సమిష్టిన ఆదీనంలో మేయవలెను. భూములుండువారలందరుకూడా సమిష్టి వ్యవసాయములో పాల్గొనవలెను. ఆగ్రామంలో కాపురంలేనివారు గాని, వుండి వ్యవసాయంలో పాల్గొననివారుగాని వున్నయెడల అట్టివారి భూములకు తక్కువ దామాషా యివ్వవలెను. అనగా వ్యవసాయముచేయువారిని ప్రోత్సహించవలెనేగాక, వ్యవసాయము చేయక భూములుండువారిని నిరుత్సాహపరచు విధానముండవలెను. గ్రామానికొక వ్యవసాయ బ్యాంకు వుండవలెను. నాటితోటలూ, నల్ల కేంద్రబ్యాంకులుకూడా వుండవలెను. ధనమున్నవారు స్వతంత్రముగా వడ్డీవ్యాపారం చేయరాదు. దానికి అంతా గ్రామబ్యాంకులోనే జమచేయవలెను. దానికి తక్కువ వడ్డీమాత్రం యివ్వబడవలెను. అప్పుడప్పులు కావలసినవారు ఆ బ్యాంకులద్వారానే తీసుకోవలెను గానివడ్డీకోసమని ఇతరులనుంచి తీసుకోవరాదు. ఇదే స్థూలంగా సమిష్టివ్యవసాయపద్ధతి. దీనిలో అవసరమయ్యేమార్పు లేర్పాటుచేసుకోవచ్చును. ఈవిధంగా జరిగినయెడల భూముల స్వంతదార్ల హక్కు-భుక్తాలు పోకుండా వుండడమేగాక, కూలీలు, రైతులు నిర్బంధిదాల్లో మునిగిపై కర్షకుల్లు, పోరాటాలకవకాశంలేకుండా పేద ధనికవాదంలేకుండా, ఉత్పత్తులలో పెద్ద, చిన్న తారతమ్యంలేకుండా పశువుల విషయంలోగాని, పాడిపశువుల విషయంలోగాని, అందరు సమిష్టిగా మేపుకొనుటకు అవకాశమున్నందున అధిక మైనవ్యర్థలుగాని, అప్పుపట్టల విషయంలో వివాదాలుగాని, కోర్టులకెక్కి కొంపలు గుల్లలుచేసుకొనే అవకాశంగాని వుండదు. గ్రామంలోని వివాదపరిష్కారాలకు ఒక వుప సంఘాన్ని చేయవచ్చును. వారే సివిల్, క్రిమినల్ వ్యవహారాలన్నీ పరిష్కరింతురు. ఈవిధంగా జేసినయెడల పల్లెటూళ్లలో కూలీరైతు తత్వము పోవడమేగాక, ధనిక, పేదతత్వముపోయి అందరు ఐకమత్యంగలిగి పూర్వస్థితికిరాగలరు. పల్లెటూళ్లను స్వయంపోషకంగా తయారు చేయవచ్చును. ముఖ్యావసరాలైన కూడుగుడ్డలకు పరాయిగ్రామంమీద ఆధారపడకుండా చేయవచ్చును. దీని వలన మైనారిటీ ఆస్తులు పుడకుండా పల్లెటూళ్ల కూలీరైతుసమస్యను పరిష్కరించవచ్చును.

ఇట్లే పట్నవాసాలవిషయంలో యజమాని, కూలీలతత్వాలనుకూడా సమన్వయం చేయవలసివున్నది. పరిశ్రమలను జాతీయంచేయడంవిషయం తర్వాత ఆలోచించవచ్చును. ముందు మాత్రం కూలి, పనిగంటలవగైరాలను నిర్ణయించి తర్వాత లాభంలో యజమానికి ప్రభుత్వానికి, కూలీలకు ఏదోఒక నిష్పత్తిలో నికరలాభాన్ని పంచిపెట్టిన యెడల యిక్కడకూడా ధనిక, కూలీతత్వం నశించి సమిష్టిప్రయోజనతత్వం పెంపొందగలదు. ఇదిస్థూలంగా పట్నవాసాలకు సంబంధించిన ఐకమత్యవిధానం. ఆచరణలో తగిన విధానం చూపక, మరన్ని కేసినా వీరిరువురిమధ్య సామరస్యం కుదరడందుర్లభం. కావున యీ మార్గాన్ననుసరించి వివరాలు నిర్ణయించుకోవచ్చును.

నేటి కమ్యూనిస్టుప్రమాదాన్నుండి దేశాన్నుద్ధరించవలెనంటే గాంధీగారి అహింసాసిద్ధాంతం మీద యీరెండు విధానాలను అమలుజరిపినయెడల కమ్యూనిజవ్యాప్తి నరికట్టగలం.

కావున ప్రభుత్వము వెంటనే పైటి శాసనసభ శాసనాలుచేసి దేశ స్వాతంత్ర్యానికి తావులేకుండా అహింసాసిద్ధాంతానికి స్థిరత్వమేర్పరచి శాంతి వాతావరణంకల్పించవలెను. ఇంతకు తక్కువ సంస్కరణ లేవైనను యీఅశాంతిని పోగొట్టజాలవు.

మొన్న మద్రాసురాజధానికి రాబడిన వ్యవసాయ సంస్కరణల సంఘంవారికి సైతం సూచించిన విధంగా వ్యవసాయసంస్కరణ లుండవలెనని కోరుతున్నా, శాసనసభ్యులు చర్చపూర్తి కాంగానే యీ కమిటీకి సమర్పించమని సహకరించకొని వున్నాము.

ఈసంవత్సరం ప్రభుత్వము తలపెట్టిన జమీందారీ రద్దు విధానములో కొన్నిచోట్ల సమిష్టి వ్యవసాయ పద్ధతి కూడా ప్రవేశ పెట్టనున్నది. ఇది పూర్వం మన దేశంలో వున్నదే. రష్యాపద్ధతిక, దీనికి నానాభేదమున్నది. మనం మాత్రం ఆచరణలో పెట్టడానికి అహింసాయుత మైనది—ఇదేఅహింసాయుత మైనది. పల్లెటూళ్ళ రైతులు, కూలీలంతా యీమార్గాన్ని ప్రజలలో ప్రచారంచేసి ప్రజాభిప్రాయాన్ని సమీకరించి ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి యీమార్గాన్ని సాధించి పల్లెటూళ్ళను తిరుగా స్వర్గతుల్యాలుగాచేసి కూడు గుడ్డలవున్న ముక్తిలో తొలగించుకొన కోరుచున్నాము.

నెల్లూరు వెంకట్రామానాయుడు

వినయాశ్రమంలో గ్రామోద్ధరణ మంత్రి శ్రీ గురుపాదం

[మా ప్రత్యేక విలేఖరి]

వినయాశ్రమం ఫిబ్రవరి 8:

"కులవిచక్షణ అను జాడ్యమును మీరు విధిగా విసర్జించాలి. మనమంతా ఒకజాతికి సంబంధించిన వారమను విషయము మీరు మరువరాదు. అర్జీల ద్వారా మీ కోరికలను తెలియచేయటం అనే బానిసత్వమునుండి విముక్తి పొందవలెనని చింతిస్తున్నాను. యిప్పుడు మనం స్వతంత్రులం. పరాయి ప్రభుత్వం మనను వదలి వెళ్ళినప్పుడు మనకు [illegible] చేయలేదు. మనకు అధికారం హస్తగతం కాగానే, మీ అందరి అభివృద్ధికొరకు చేయవలసి యున్న ప్రణాళికలు ఆచరణలో పెట్టడానికి ప్రారంభించినా [illegible] నిర్ణయించుకున్నాము. మద్రాసు దేశోద్ధరణకు [illegible], హైదరాబాదు రంగాలలో [illegible]. పన్నుల ద్వారా రాబడిని వృద్ధిచేయుటకు మీకు నూతన పన్నుల భారం వేయుటకు మాకు యిష్టంలేదు. 45 కోట్ల రాష్ట్రాదాయములో 17 కోట్లు మద్యపానం రాబడి తగ్గిపోయింది. మిగతా రాబడిని అన్నింటిని పంచవలసి వస్తున్నది. వీటన్నింటిని యే ప్రభుత్వము తెల్లవారేలోపల సవరించలేదు. స్వాతంత్ర్యమంటే ప్రభుత్వమును నిరసించుటకాదు. ప్రభుత్వమును యేమిఅడుగవలెనో, యేది అడుగవలసిన లేదో ప్రజలకు విజ్ఞానం యెంతైనా అవసరం.

"జమీందారీ విధానం రద్దు అవుతున్నది. నిర్బంధ విద్యావిధానం అమలులోకి వస్తున్నది. వ్యవసాయ సంస్కరణలు అమలు జరుపబోవు చున్నాము. యివి అన్నియు ఒక్కొక్కటే అమలులోకి వస్తవి. దేశాభివృద్ధికి 10 సంవత్సరాల వ్యవధైనా వుండాలి. మీరు ఓపికపట్టండి. ఈనాటి మీ మంత్రులు సామాన్యజీవితముకే [illegible] ప్రభుత్వంతో యెప్పుడు సహకరించితే అప్పుడు దేశము అభివృద్ధి చెందుతుంది. అర్థమాంద్యము ఈ పరిస్థితికి మూలకారణం. యిది ప్రత్యేకవ్యక్తికి గాని, కులమునకు సహాయం చేయుమనటంగాని, చేయటంగాని చేయ[illegible]లదు" అని మద్రాసు గ్రామోద్ధరణ, మద్యనిషేధ మంత్రి డా॥ యస్. గురుపాదంగారు నిన్న ఉదయం వినయాశ్రమం దర్శించినపుడు, ఒక బహిరంగసభలో ఉపన్యసించారు.



మంత్రిగారి వెంట కుటీర పరిశ్రమల డిప్యూటీ కమీషనరు తంగిరాల రాఘవరావు, ఒంగోలు ఓ. ఐ. కె. వీరభద్రస్వామి, మద్యనిషేధ డిప్యూటీ సూపరింటెండెంటు మాగులూరి రామారావు, తాలూకా కాంగ్రెసు సెక్రెటరీ పుల్లెల రత్తయ్య, జిల్లా కాంగ్రెసు సేవాదళ బోర్డు కార్యదర్శి [illegible] సుబ్బారావు, పొన్నూరు పసుపుల డాక్టరు ఇంకా యితర పోలీసు రెవిన్యూ అధికారులున్నారు.

"సర్దారు" గొల్లపూడి సీతారామశాస్త్రి, సేతి [illegible], ఆశ్రమస్థుల డాక్టర్ బసవయ్యగార్లు ఆహ్వానించారు.

కదోజ నవివ్యాకేంద్రములో జాతీయ జండాను ప్రతిష్ఠించి, మంత్రిగారు, వినయాశ్రమమునకు సంబంధించిన అన్ని సంస్థలను, విద్యాలయములు, ఆస్పత్రిలు, పసుకేంద్రము, వసతిగృహాలను సందర్శించారు. ఈ తాలూకాలో తాటిబెల్లం సమృద్ధిగా తయారుచేయవచ్చునని తమ అభిప్రాయమును వెలిబుచ్చుతూ, వినయాశ్రమములో సహకారపద్ధతిమీద తాటిబెల్లం పరిశ్రమకేంద్రమును నెలకొల్పుటకు ప్రయత్నిస్తామని వెల్లడించారు. అనంతరం మంత్రిగారు నూతనముగ లేడీడాక్టరు వసతికొరకు నిర్మింపబడిన గృహమునకు ప్రవేశ మహోత్సవం చేశారు. భవననిర్మాణదాత భాగవతుల అంజనేయులుగారు. మంత్రిగారికి నూలిన ఖద్దరువస్త్రములను సమర్పించారు. దానిని "అపూర్వబహుమాన"మని చిరునవ్వుతో స్వీకరించారు.

1921 సం॥లో మహాత్మగాంధీగారు హరిజన ప్రవేశ మొనరించిన దేవాలయము సందర్శించమని "సర్దారు" శాస్త్రిగారికోరగా, "దేవునిలో మని షిలేడు, మనిషిలో దేవుడున్నాడనే నమ్మకం" [illegible] రావాలన్నారు. ఇచ్చట ఆశ్రమ "దక్షిణచికిత్సాలయం"లో వైద్యనిపుణులైన [illegible] మంత్రిగారు సందర్శించి [illegible] లేడీ డాక్టరు శ్రీమతి రామలక్ష్మికి సలహానొసంగిరి.

భోజనానంతరం, కర్లపాలెం దగ్గరలోనున్న "దాసునగర" ప్రవేశమహోత్సవము జరుపుటకు మంత్రిగారు సిబ్బందితో వెళ్ళిపోయినారు.



ఎలిజబెత్ కుమారుడు ప్రిన్సె ఛార్లెస్ ఫిలిప్ ఆర్థర్ జార్జి ఆవ్ ఎడింబరోను ప్రపంచ ప్రసిద్ధ బ్రిటిష్ ఫోటోగ్రాఫర్ సెసిల్ బీటన్ బకింగ్‌హాం ప్యాలెస్‌లో ఫోటో తీశారట.

నేను వ్యతిరేకినిగాను." అని చెప్పారు. [illegible] గారి అభినందనములతో సభ ముగిసింది.

అనంతరం, మంత్రిగారికి కర్లపాలెం "గ్రామ [illegible] గ్రంథాలయ కమిటీ" వారు తేనీటివిందొసంగిరి. మంత్రిగారు సిబ్బందితో బాపట్లకు వెళ్ళిపోయిరి.

సాయంకాలము 6 గం॥ లకు "దాసునగర ప్రవేశమహోత్సవము"ను, బాపట్ల తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు పుల్లెల రత్తయ్యగారు జరిపారు.

జాతీయజండాను, పాకాల వెంకట్రామానాయుడు, (అఖిలభారత కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి)గారు ప్రతిష్ఠించారు.

'నవీనవిద్యాలయము'నకు శంకుస్థాపన మహోత్సవము కె. రామకృష్ణయ్యగారు, "ఆసుపత్రి" శంకుస్థాపన శ్రీమతి [illegible], "పూజా మందిరము"నకు శంకుస్థాపన [illegible] రామచంద్రుడుగార్లు జరిపారు. ప్రజలు పుత్సాహంతోనై యీ కార్యక్రమములో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ [illegible] రామచంద్రుడుగారు మాట్లాడుతూ, 'స్వతంత్ర భారతములో ప్రజలచేత [illegible] బడిన మంత్రివర్గమును, [illegible] మంత్రి [illegible] ప్రజాకార్యక్రమములో [illegible] నిరాకరించడముకు తాను చింతిస్తున్నానని, అధికారంలోవున్న [illegible] మరచిపోరాదని, యిది గాంధీగారి ప్రబోధమని, ఆర్థికస్వాతంత్ర్యం మనకింకారాలేదని, ప్రజలు అట్టి దాన్ని సుస్థిరంచేసుకోవాలని' చెప్పిరి.

శ్రీయుతులు పాకాల [illegible], పుల్లెల రత్తయ్య, [illegible] సుబ్బారావు, టి. కృష్ణమోహనరావు, టి. జయ్యరుసాము గార్లు [illegible] మాట్లాడిరి.

దాసునగరం

కర్లపాలెమునకు దగ్గరలో నూతనముగా నిర్మాణము చేయబడిన "దాసునగరం" అనే ప్రదేశమునకు, ప్రవేశమహోత్సవము జరుపుటకు గ్రామోద్ధరణ శాఖా మంత్రి డా॥ యస్. గురుపాదం గారు తమ సిబ్బందితో తే 2-2-49 ది మధ్యాహ్నము యిచ్చటికి వచ్చిరి. వివరము లన్నిటిని తెలుసుకొని, మంత్రిగారు సంతోషం, తమ [illegible] చేసియున్న ప్రజల సద్భావంచి, సభాసదులకు [illegible] యీ విధముగా చెప్పిరి. "దాసునగర ప్రవేశమును ప్రభుత్వము యింతా ఆమోదించలేదు. అలాంటి నగరప్రవేశమహోత్సవమును జరుపుటకు, [illegible] కలిగిన మంత్రి నయినందున, నేను చేయజాలను. [illegible] యీ ప్రవేశమహోత్సవమును నేను చేయజాలనందుకు చింతిస్తున్నాను. కాని [illegible]

కామినియా నూనె [రిజిష్టర్డు]

శిరోజములకు, మెదడుకు, అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటలోను అసమాన ఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేతిరుమాలపై చల్లుకొనినచో చుట్టు [illegible] గుమ గుమ మనోహర వాసనను వెదజల్లును.

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2

ఎంత మంచి గాజులమ్మా ఎవరంగట్లోనవ్వా?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు [illegible] —నెల్లూరు

సినిమా నిర్మాణంలో శబ్దసంగ్రహణం

శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు

సినిమాఇండస్ట్రీలో యూనైటెడ్ ఆర్టిస్ట్స్ వంటివి. చాలాకాలంవరకు మూగ (సైలెంట్) సినిమాలే తయారవుతూవచ్చాయి. ఇటీవలే 1920లో శాస్త్రజ్ఞుల కృషిఫలితంగా సినిమాలూ శబ్దాన్ని పొందు పరచేఉద్దేశం కనుగొనబడింది. మూకే, కేమెరా, లూమియర్స్ ట్రిక్ గ్రీక్, కాల్, ఎడిసన్—ఇందరు శాస్త్రవేత్తలువిన్నించిన యంత్రోపకరణాల ఆధారంగా, కామెరా, ప్రొజెక్టర్లతయారై ప్రపంచమంతటికీ వినోద విజ్ఞానవిద్యలు పాఠవములుగా ఘనకార్యమవి. సౌండ్ ఫిలింనిర్మాణంలో కామెరా, సైక్రోఫోనులు అతిప్రధానమైన అవయవాలు. వీటితో నిర్మించబడిన చిత్రాన్ని లక్షలాది ప్రేక్షకులకు తెల్లనితెరమీద మాటించగల యంత్రం ప్రొజెక్టర్. లక్షలాది రూపాయల వ్యయంతో తయారవుతున్న ఈ మాతృక కళాసృష్టి పర్యవసానం 35 మిల్లిమీటర్లు వెడల్పుగలిగిన సెల్యులాయిడ్ ఫిలింరిబ్బన్‌పై ఫొటోగ్రాఫ్ చేయబడుతుంది. ప్రపంచవ్యాప్తమవ్వటానికి నిర్మాణంచేయగల ప్రపంచశక్తి అతిసూక్ష్మమైన అణువులలో ఇమిడివున్న విషయం తెలిసినతర్వాత ఇదిఅంతి విచిత్రంగా కనించకపోవచ్చు.

ఫిలింను కేల్స్‌గా కొలతవేస్తారు. 1000 అడుగుల ఫిలిం ఒకకేలు. ఒక్కకేలు ప్రదర్శనకాలం సుమారు 10 నిమషాలు. ఈఫిలింతోవున్న కామెరాతో సెకండుకు 24 బొమ్మలు చొప్పున తీస్తారు. ఇదే వేగంతో ప్రొజెక్టరు ఒక్క సెకండులో 24 బొమ్మలు మారుతాయి. ఈ బొమ్మల వరసకు ప్రక్కగా ఫిలిం పాడుగునా ఒక గీతవంటిది వుంటుంది. దీన్ని 'సౌండ్‌ట్రాక్' అంటారు. దీనిలోనే, మనం వింటున్న మాటలు, పాటలు, సంగీతం, వర్యమూ ఉత్పత్తికావటం. సినిమా తీసేటప్పుడు కామెరాతోపాటు, శబ్దాన్నిగ్రహించే యంత్రం సైక్రోఫోనుకూడ వుంటుంది. సినిమా నిర్మాణంలో కామెరా, ప్రేక్షకుడి మొక్కలి సునిశితమైన నేత్రంగా చెప్పవచ్చు—తానుమాస్తున్న వస్తువుమీదనుంచి నిశాల అనంత ప్రకృతిలోకి, మన మాపు పోగలిగినదానికంటె ఎక్కువదూరానికి, తనదృష్టిని పారించగలదు, ఈ కన్ను. ఏమాత్రం బాధపొందకుండా ఎంతటి చెవులు చిల్లులుపడిచే శబ్దాన్నయినాసరే, వినివించని గుసగుసలు, కర్ణపుటాలను ఛేదించే పిరైనుల భోరుగర్జనలు—మరెటువంటి శబ్దాన్నయినా గ్రహించగల అద్భుతశక్తితో కూడుకొన్న చెవి, ఈ సైక్రోఫోన్; సైక్రోఫోన్ గ్రహించిన శబ్దం, ఫిలింలోని 'సౌండ్‌ట్రాక్'లో ఇమడ్చబడుతుంది—ఈపనిచేయటంలో, మనంమాస్తున్న వర్తిలింబానికీ, వింటున్న ధ్వనికి సరియైన క్రమతి (Synchronisation) వుండేటట్లు చూడటం ఎక్కువి ముఖ్యం. ఈవిధానంలో శబ్దాన్ని కాంతిరూపకంగా ఫిలింపైకెక్కించబడుతున్నది. ప్రొజెక్టరులో ఫిలింమీదనున్న సౌండ్‌ట్రాక్‌మీదుగా కాంతిప్రసరించి, వెలుకడిన ఆకాంతిని శబ్దరూపకంగా వినిపించటం జరుగుతున్నది. అంటే శబ్ద లేవరంగాలు కాంతికిరణాలుగా, కాంతికిరణాలు శబ్దతరంగాలుగా మార్పుచెందటం జరుగుతుంది. ఈ అసాధారణ కార్యనిర్వహణం, 'ఫోటో ఎలక్ట్రిక్ సెల్' అనే సాధనంతో సాధ్యమవుతున్నది. ఇది పైన్స మనకందజేసిన కొత్తవస్తువు. ఈశతాబ్దపు విజ్ఞానశాస్త్ర విశేషములలో ఎక్కువి ముఖ్యమైనదగు చెలివిజన్‌లోకూడా, ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ఉపయోగించబడుతుంది. దీనినిర్మాణం, 'ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్' అను నూతన శాస్త్ర సిద్ధాంతమునై ఆధారపడి యుంటుంది. అది పనిచేసేవిధానం. ఎలక్ట్రిసిటీకు సంబంధించిన కొన్నిధనిక శాస్త్రపరిజ్ఞానం వుంటేనేగాని

శ్రోతలకులను తన్మయత్వంలో ముంచి, కథకు పట్టు చెయ్యటకు వీలుగా కట్ట ఘంగ్రిహణం లేకుండా, అలాచించటంలోనే వర్ణనకు భావప్రటిమ, భాషాధ్వనము, కళాహృదయాలు విదిత మవుతాయి. శబ్దాన్ని ఉపయోగించుకోవలసిన అవకాశాలను అంతంచేసు.

బ్రీఫ్ ఎన్‌కౌంటర్ (Brief Encounter) అనే ఇంగ్లీషు చిత్రంలో ఒక అద్భుతమైన శబ్దసంగ్రహణాన్ని కలసేసు చూడండి.-

ఇద్దరు పిల్లలకులు- వివాహం ఎప్పుడో అయిపోయింది- ఇక వివాహం వారికిదు ఎక్కడనుంచి వస్తుంది-

తమకు చేసిన అంబుబాటులో వుండే ఆకర్షణలన్ని పంపాదకాభ్యర్థనలు- పెట్రోలోపే అనివార్యమైన బంధంచేస్తాయిగమక.

★★ చిత్రజగత్ పేజీ ★★

దర్శకునిమీదపడింది. ఈ అంశం గ్రహించటానికి మన తెలుగు అరవచిత్రాలను ఉదాహరణగా తీసుకుంటే భవిష్యం శూన్యం-

శాస్త్రసహాయమున సమకూర్చిన మహాద్భుతకళా రూపములను సవిధంగా వినియోగించితే చక్కనికళా నిర్మాణం చేయవచ్చునేది మన దర్శకులు, మన టెక్నీషియన్లు తెలుసుకొన నిరాకరిస్తున్నారు- కేవలం మెకానికల్‌గా శాస్త్రసాధనాలను ఉపయోగపెట్టుటమే మనవాళ్ళు ఈనాడుచేస్తున్న పని.

నిజానికి, ఈరోజుమనంచేస్తున్న తెలుగు అరవం, చాండీకూడా) సినిమాలు, అసలు సినిమాలుకావు- స్టేజిమీద ప్రదర్శించిన నాటకం చూచేబదులు, అటువంటిదాన్నే ఫిలిం రూపకంగా తెరమీద చూస్తున్నాం. దీనికి ఒకటేకారణం – సినిమాదు ఉపయోగపెట్టబడే సాధనసామగ్రి, సినిమాతోపే పకరణాలు—వీనిని ఉపయోగించుకోవటంలో గల అపూర్వ అవకాశాలను అవగాహన చేసుకొనుటకు ప్రయత్నించకపోవటమే-

శబ్దసంబంధమైన విషయములు మాధుర్యకములుగా చెప్పవచ్చు—; మాటలు (స్పీచ్) – సహజధ్వనులు, సంగీతం– మనం తెవమోదచూస్తున్న ప్రతిబింబంతో శబ్దాన్ని సమ్మేళనం చేసేటప్పుడు విషయంలో ఏశబ్దం అందగిస్తుంకో ఎన్నుకోవటం దర్శకుడు చేయవలసినపని. దానిలో అలని కళానైపుణ్యం తెలిసిపోతుంది.

ఒక హంతకుడు గాఢనిద్రిలోవున్న ఒకనిని హత్యచేసేఘట్టం – హంతకుడు అడుగులోఅడుగు వేసుకుంటూ అతనిన్ని సమీపిస్తాడు-

సైక్రోఫోనును ఏవిధంగా ఉపయోగించాలి?

(1) ధ్వనులన్నింటినీ – హంతకుని అడుగుల ధ్వని, నిదురపోయేవాని గురక, వీధిలోనుంచి వచ్చేశబ్దాలు

(2) హాల్యిసీనులో నిశ్శబ్దం, వెలుపలి శబ్దాలు మాత్రం– వీధిలోనుంచి వచ్చేశబ్దం-

(3) హాల్యిసీనులో దొన్ని ప్రత్యేకశబ్దాలు- నివర్తిపోయేవాని గురక- హంతకుని అడుగుల చప్పుడు-

(4) ఏశబ్దాలులేవు- హంతకుడి చేతిలోనిక్షి పోటుమాస్తాం- చంపబడినవానికేక వినిపించదు.

ఈ విధానమంతా ఎంత కృత్రిమంగా సోచించినా ఇలా పరిణమించిందనో' తన విచక్షణా జ్ఞానాన్ని వినియోగించటంలోనే వున్నది దర్శకునిప్రావీణ్యం. సినిమాలూ శబ్దాంతరాల ప్రత్యేకతలప్పుడే సమ్మేళనం కాగలదు.

ఈ రెండింటిని మాచించడానికి, అతిచేరంగా వినవలసిందా ఘంగ్రహణ ఎక్స్‌పెరిమెంటబడి, ప్రతిక్షేమ మంగా నిలుస్తూ నిదానంగా పదిచే లొకిక్ చెప్పినాసరి- చివరిలో మాచిస్తాను. చివరభాగంలో భర్తనుంచి కట్టుకొడసారిగా అప్పుడే వైధవ్య భార్య ఆ ఎక్స్‌పెరిమెంట్‌నించి పడటానికి ప్రయత్నిస్తుంది-

శబ్దంలో బడుదుడుకులేకుండా, కలతచెందిన ఆమె ముఖంపైపడిన కటికీలలోనుంచి వచ్చేకాంతి, కామంతోకూడిన తన పెచ్చి పరిణయానికి లొంగిపోవటం వయసుమీరిన తాను చేయదగిన పనిగా దన్న విషయాన్ని జ్ఞప్తికితెస్తాయి. ఆమె ఆత్మహత్య చేసుకోదు.

ఇలా శబ్దసంగ్రహణంకూడా మెకానికల్‌గా చేసే పని కాదనేది తేలిపోయింది.- అదీ ఒక కళ- చక్కగా ఉపయోగపెట్టితే కళకళలాడుతుంది. లేకుంటే వెలవెల బోతుంది.

శబ్ద సంగ్రహణ సాధనాలను సంస్కరించటంలో అమెరికనులు ఎక్కువ శ్రద్ధచూపుతున్నారు.- ఫిలింమీద కిరాయ్యకాలపిన మాటలలో లోపాలను సరిచేయటానికి సరియైన సాధనం కూడా వాళ్ళు కనిపెట్టారు. శాస్త్రం ప్రసాదించిన వరాన్ని సర్వనియోగం చేసుకోవటం చేయదగినపని. భరింపలేని ధుంధుంలో భాగపడే ఒక పాత్రచేత శాస్త్రీయమైన కంఠంతో చక్కగా ఒక మంచి మనం ఎంత అభివృద్ధిలోచ్చామో చూచి మనం ఎంత అభివృద్ధిలోచ్చామో చూచి మనం ఎంత అభివృద్ధిలోచ్చామో చూ

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 14 of 1949.

Succession Certificate

In the matter of the debt due to Vedam Subba Rao —DECEASED

వేదం సుందరరామయ్య —పిటిషనరు.

1. వేదం పిచ్చమ్మ
2. అ. కామాక్షమ్మ
3. అల్లాడి కనకమ్మ
4. అ. కృష్ణవేణమ్మ

} —రెస్పాండెంట్లు.

యుండుటవల్ల రెస్పాండెంట్లకు తెలియజేయడమేమనగా: కేపిటల్ ఇండియాకా ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్ వారి పాలసీ నెం 49806 బడును బట్టిన్ని వోరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారి పాలసీ నెం 844249 బడును బట్టిన్ని శేటు వేదం సుబ్బారావుగార్కి చేరవలసిన పాలసీ మొత్తములను రాబట్టు కొనుటకుగాను పిటీషనరు తన పేరటికి Succession Certificate యివ్వవలసినదిగా కోరి పిటిషన్ దాఖలు చేసుకొన్నందున సదరు పిటిషన్ తే 7–3–49 దికి వాయిదా వేయబడి వున్నది. సదరు విషయమై ఆక్షేపణలు గలవారు తే 7–3–49 ది వుదయం 10 గంటకు కోర్టుకు హాజరై మనవి చేసుకోవలెను.

సి. మాలకొండయ్య – అడ్వకేట్

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం 484 / 48 వ.

పుంగనూరు మాలకొండయ్య —వాది.

షేకు ఇబ్రహంసాహెబు —ప్రతివాది.

యీ నెంబరువారి సిమీద ప్రాంసరీనోటు బాపతు రు 122–6–0 లు దావాఖర్చులు వడ్డీరాబట్టుకొనుటకు దావా వేసినాడు. నోటీసు నిమిత్తం తే 24–2–49 దికి వాయిదా వేసినారు. నీ ఆక్షేపణలు కోర్టుకు పగలు 10 గంటకు హాజరై తెలుపుకోవలసినది—

యస్. వి. శేషయ్య – వాదిఅడ్వకేట్.

నెల్లూరు సబ్ కోర్టులో

అసలు నెం 106 of 46 వ.

E. P. No. 149 of 48

పర్వతరెడ్డి కోదండరామిరెడ్డి —వాది.

కమలాబాయిఅగైరాలు —ప్రతివాదులు.

షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు ఆస్తిని శ్రీ కోర్టువారు తే 11—4—1949 దికి యీలం వేయుదురు. కావలసినవారు పాటలుపెట్టి కొనుగోలుచేయవచ్చును.

—: షెడ్యూలు :—

నెల్లూరు టవున్ మూలపేట బోండిలీపిక్ వార్డు నె 20 రు పాత డోరు నె 224 రు, కొత్త డోరు నె 114 రుకు హద్దులు: (తూర్పు) మాణిక్యమొదలియిల్లు (పడమర) మోహినిసింగు ఖాళీస్థలం (వుత్తరం) దేవిసింగుఖాళీస్థలం (దక్షిణం) క్రిష్ణ లక్ష్మణసింగుయిల్లు. ఈ హద్దులలోని ఖాళీస్థలం 80 అంకణములు స్థలంమాత్రం. ఈ స్థలంమీద కట్టివుండె కట్టడములు మినహా ఖాళీస్థలం మాత్రం వేలం.

ఆర్. వి. గోవిందరావు,
వాది వకీలు.

కుష్టు ✶ బొల్లి

వగైరా సేవావ్యాధులు - వెగ - వివాయ వ్యాధులకు గ్యారంటీ చికిత్స-
పెలవే క్యాటలాగుకు వ్రాయుడు.
డి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు.
డి. రెడ్డి అండ్ కో. [రిజిస్టర్డు]
గోపాలపురం — తూర్పు గోదావరిజిల్లా
(వయా) — వరుకు.

జమీన్ రైతు

సర్వధారి మాఘ బహుళ షష్ఠి
18–2–1949 :: శుక్రవారం

దేవాదాయ, ధర్మాదాయాల బిల్లు

★

దీర్ఘవాద ప్రతివాదాల తదనంతరం మద్రాసు అసెంబ్లీ దేవాదాయ ధర్మాదాయబిల్లును 30 మందితోకూడిన జాయింటు సెలక్టుకమిటీ పరిశీలనకు పంపింది—

ఇది కేవలం సంఘక్షేమం నిమిత్తం వుద్దేశింపబడింది. ఆలయాల, ధర్మసంస్థల ఆస్తుల దుర్వినియోగమును, దుష్పరిపాలనను అరికట్టి, వాటి స్థితిని చక్కబరచుటకు, వాటిని నేరుగా ప్రభుత్వ అజమాయిషీక్రిందకు తీసుకొనడమే యీ బిల్లు ముఖ్యోద్దేశం—

ఈ దేవాలయాలు ధర్మసంస్థలు నిర్వహణలో చాలానష్టం పొందుతున్నాయని, వాటికి తగిన రక్షణకల్పించాలనే ఆందోళనఫలితంగా జస్టిస్ మంత్రివర్గం 1927 లో హిందూమత ధర్మాదాయ సంస్థల శాసనాన్ని తెచ్చి, హిందూ రిలిజియస్ ఎండోమెంట్ బోర్డును స్థాపించి, ఆ సంస్థల సక్రమనిర్వహణ అజమాయిషీమాత్రం దానిపైపెట్టింది. కాని ధర్మకర్తల దుష్పరిపాలన నెదుర్కొని, పరిపాలనను సక్రమమార్గములో పెట్టగల అధికారాలు దానికి లేకపోబట్టి దాని వునికే నిరర్థకమని అనుభవాన్నిబట్టి రుజువైంది. కాబట్టి అలాంటి బోర్డులవల్ల కలుగగలఫలితం శూన్యమని ప్రభుత్వం యీచర్యకు గడింగనది.

కాని యింతటి సదుద్దేశంతో, సంఘక్షేమం నిమిత్తము చేస్తున్న యీ సంస్కరణకు కూడా అసెంబ్లీసభ్యులు, ముఖ్యముగా వైద్యనాథయ్యర్ లోటి కాంగ్రెసుసభ్యులు సంకుచితంగా అడ్డుపడి, ప్రతిఘటించ ప్రయత్నించడం చింతనీయం—కాంగ్రెసుపవిత్రనామానికే తీరని కళంకం. వీరి ప్రతిఘటనంతా మతవిషయాల్లో ప్రభుత్వజోక్యం పనికిరాదని – ప్రభుత్వ 'సెక్యులర్' విధానానికి యిది వ్యతిరేకమని—

మనది మతాతీతప్రభుత్వమే కావచ్చు. కాని మతమంటే ఏమిటి? మతాన్ని సంఘసంస్థ, మానికి ఒక సాధనంగామాత్రం వుపయోగిస్తున్నారు మన పూర్వీకులనుండీకూడా. ప్రధాని చెప్పినట్లు ఆరోజులలో దేవాలయాలు కేవలం ఆరాధనాలయాలుగానే గాకపాఠశాలలుగా, నాట్యశాలలుగా, అనాథ శరణాలయాలుగా, న్యాయస్థానాలుగా, సంస్కృతికి కేంద్రాలుగా విలసిల్లేవి. అందుకల్లే చేర, చోళ, పాండ్య, పల్లవ, విజయనగర, మహారాష్ట్ర పరిపాలకులు దేవాలయాలకు విశేషంగా ఆస్తులిచ్చి పోషించారు—

కాని యీనాడవి ఏవిధంగా తయారైనవి? వాటి విశిష్టతయంతో యీనాడవి నడుపబడుతున్నావా? నేడవి కేవలం, నిక్కచ్చిగా చెప్పవలసివస్తే అవినీతికి, అక్రమాలకు, అన్యాయాలకు, స్వార్థపరత్వానికే నిలయాలై కేవలం పాపకూపాలుగా తయారైనవని చెప్పక తప్పదు. దేవునిపేరుతో ఆస్తులు దుర్వినియోగపరచి కొందరు వ్యక్తులు లాభపడడం జరుగుతున్నదేగాని సంఘానికిసరే పోనీయండి, దేవునికికూడా నిత్యాభిషేక సంస్కారాలుకూడా జరగడంలేదు. కొన్నికొన్ని ఆలయాల్లో దేవుని ప్రసాదంకూడా అమ్ముకొని డబ్బుచేసుకొనే పాద్యార్ఘ్యాలుకూడా లేకపోలేదు. ఇదేవిధంగా

చి॥ శివకుమార, సౌజన్యాదేవిగారల కల్యాణ వేదిక

సాహిత్యపిపాసులు, కవిజనపోషకులు, వితరణ ధర్మశీలురగు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి ద్వితీయ ప్రథమ పుత్రుడు ఆయుష్మాన్ శివకుమార్ (బి. కాం) గారికిని, ధర్మదాతలగు రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి వంశీయులును, సారస్వతారధకులగు శ్రీ రేబాల చినసుబ్బరామిరెడ్డిగారి ఏకైకపుత్రిక శ్రీ సౌజన్యాదేవిగారికిని వివాహ మహోత్సవం 16-2-49 రాత్రి 2-36 గంటలకు వైభవోపేతంగా జరిగినది.

మండలప్రముఖులేగాక, మంత్రులు శ్రీ గోపాలరెడ్డి, మాధవమీనన్, హారిజన్ మంత్రి కూర్మయ్య సీతారామరెడ్డి, డిప్యూటీస్పీకర్ శ్రీ అమ్మన్నరాజా, రుక్మిణీలక్ష్మీపతి, హాం సెక్రెటరీ ఫుల్లారెడ్డి మున్నగు పెద్దలందరును, ప్రముఖ కవులగు జాషువ, పుట్టపర్తి, తుమ్మల, వెంకటశేషశాస్త్రి, కాటూరు వెంకటేశ్వరరావు, మనసరపకవి మున్నగు పెద్దలేగాక శ్రీ రామిరెడ్డిగారి పెద్దకుమారుడు పట్టయ్యకూడా సపత్నీకంగా విచ్చేసిరి.

చక్కనిఏర్పాట్లు. ఎలక్ట్రిసిటి సెల్లాయుకం పెనూరింటిలు మెరుగు. భోజనాదులలోకూడా రామిరెడ్డి హితవు పాటించినట్లున్నది. అనవసరభాగం కొంతతగ్గి చక్కగా వుండినది. పెండ్లికొమరుని పుత్సాహంతో కోడుకరాకడంలో బాజాసందడి కూడా కాల్చబడింది. మొత్తానికి యెక్కువ ఖర్చుపెట్టి చక్కని ఏర్పాట్లుచేశారు. లక్షలాదిఆస్తి. ఒక్కటే కొడుకు. ఇక చేతికొద్దీ ఖర్చుపెట్టడం సహజమే! శాశ్వతప్రయోజనాలుగా వివాహాన్ని ఫిలిము తీశారుకూడా.

17 తేది ఉదయం 9 గంటకు కవితా సమ్మేళనం సాహిత్యద్రష్ట శ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతన జరిగినది. పైన వుదహరించిన కవులేగాక మదివర్తి కొండమాచార్యులు, కణ్వశ్రీ, శివారెడ్డి, చిదంబరశాస్త్రి, విశ్వేశ్వరశాస్త్రి, మాధవరాయశర్మ ప్రభృతులుకూడా పాల్గొనిరి.

రాయప్రోలు, వేమూల మున్నగువారు తమ పద్యాశీస్సుల పంపిరి. అందరు వారి వారి పద్యకుమాళితో ఆశీర్వదించిరి.

17 సాయంత్రం హరీంద్రనాథ చటోపాధ్యాయ గానం మధురతరహాస్యయుతమై, శ్రోతలను తన్మయతతో ముంచివేసింది. గోపీనాథ వెంకటమణి పార్టీవారి నృత్యభంగిమములు కళాభిజ్ఞులకు ఎక్కువ సంతోషమును కూర్చినవి.

విలేకరులు కిర్యాత.

దక్షిణదేశంలో ప్రసిద్ధికెక్కిన ఎన్నోమఠాలు, ధర్మసంస్థలు స్వార్థపరుల చేతులలో చిక్కుకొని సంఘానికి మాత్రం వుపయోగపడడం లేదు. ఇంతెందుకు, నెల్లూరుతాలూకా ఇందుకూరుపేటలో 60 ఎకరాల ఆస్తిగల ఒక ధర్మసంస్థ నామరూపాలు లేకుండావుంది. ఇది ఎందువల్ల యీలిస్టులో చేర్చబడలేదో తెలియకుండా వుంది.

ఇన్ని అన్యాయాలకు స్థావరాలైన యీసంస్థలను అవిష్కంగానే సాగనివ్వవలసిందేనా? ధర్మకర్తలు ధర్మాదాయాలను దుర్వినియోగం చేస్తుంటే ప్రజాప్రభుత్వంచూస్తూ వూరుకుంటుందా? ప్రధాని ప్రశ్నించినట్లు దేవునిపేరు చెప్పి ప్రజలు తాగి దుర్భరస్థితికి గురౌతుంటే చూస్తూ వూరుకోవలసిందేనా?

పీఠాధిపరిపాలకులు ఎన్నటికీ వీటిని సహించరు. ఆనాటి ఆచారప్రకారం పూజావిధులు కొరతలేకుండా నిర్వర్తింపబడునని ప్రభుత్వం హామీ యిచ్చినతర్వాతకూడా, మతానికి దెబ్బతగులుతుందనడం కేవలం స్వార్థంతోకూడిన వాదననిపించుకొంటుందేగాని మతంమీద – దేవునిమీద అభిమానంమాత్రంగాదు. అందువల్ల వీరి ప్రతిఘటనను, ఆందోళనను పాటించవలసిన అవసరముండదు. దీనికి ప్రజల సహకారం సానుభూతి లభించగలవుంటుంది. ఇది శాసనరూపం పొందితే ప్రజల సంతోషిస్తారు. ఈ శాసనం మూలంగా దేవ-ధర్మసంస్థలకు పూర్వవైభవం సిద్ధింపగలదని ఆశిస్తాము—

పెదచెరుకూరు కేంద్ర పాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

25-1-49 తేది అనంతపూర్ డివిజనల్ ఇన్స్పెక్టరు శ్రీఆసం పద్మనాభరెడ్డిగా రధ్యక్షతన జరిగింది. శ్రీ వంగల్లు కోదండరామ రెడ్డిగారు జాతీయపతాక నెగురవేసిరి. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు తన సారిరంభోపన్యాసంలో వుపాధ్యాయులకు హితోక్తుల చెప్పిరి. జిల్లా విద్యాధికారి శ్రీ లక్ష్మీనారాయణ శాస్త్రిగారు వుపాధ్యాయుల విధులను గూర్చివుపన్యసించిరి. తదనంతరం శ్రీ ఏటూరు శ్రీనివాసాచారిగారు విద్యార్థుల ఆరోగ్యవిషయమై వుపాధ్యాయులు తీసుకోవలసిన శ్రద్ధనుగూర్చి ముచ్చటించిరి. కార్యదర్శి మల్లికార్జునయ్య సాంవత్సరిక నివేదికను చదివి, సభాధ్యక్షుని పద్యపంచకములచే ప్రశంసించిరి. 'టీ', ఫోటో, రాత్రి బాలుర వినోదాలు, వుపాధ్యాయుల కృష్ణరాయబారనాటకంలోని కొన్నిరంగములు ప్రదర్శింపబడెను.

—యా. వి.

కొత్తగూడెం డిప్యూటీ తాసిల్దార్ సంచారం

19–2–49 నుండి 21 వరకు:- కాకతాలపురం, కండలిపల్లి, పర్లపాడు, ముద్దుమాడు, కురిచర్లపాడు గ్రామాలు.

22 తేది నెల్లూరుకు వచ్చెదరు. 23 తేది కేదారుపాలెం, పదరుపల్లి, కల్లూరుపల్లి, కంచేపల్లి, నాగులవరం, అన్నపల్లిపాడు గ్రామాలు.

24 తేది ముత్తుకూరుకుపోయి, 25 నుండి 28 వరకు పుంగనూరుపాడు, వల్లూరుఖండ్రిగ, మామిడిపూడు, కోడూరుఖండ్రిగ, విలకానిపల్లె, ముంగమూరు, పొంనడకొరువుఖండ్రిగ, జంగంకొరువు గ్రామాలను తనిఖీచేయుదురు.

సర్దార్ పటేలురాక

సర్దార్ వల్లభాయిపటేల్ 23 తేది వుదయానికి మద్రాసుచేరెదరు. 23 సాయంత్రం బహిరంగసభ, 24 తేది బెంగుళూరుకు పోవుదురు.

ఆంధ్ర
దంతవైద్యశాల
ట్రింకురోడ్డునుండి
ప్రిమియరుబ్యాంకు ఎదుటియింటికి
మార్చబడింది-
— దయచేసి గమనించండి —

నెల్లూరు వార్తలు

—విమర్శకుడు—

మైకాభాగ్యవంతుడు శ్రీ నెల్లూరు వెంకటరెడ్డిగారు నెల్లూరులోని 'మణీటాకీస్'ను కౌలుకు 10 సంవత్సరాలకు 40 వేల రూపాయలకు తీసుకున్నారు.

వీరు కోవూరులోను, గూడూరులోను బ్రహ్మాండమైన సినిమాహాలులు కట్టిస్తున్నారు.

మణీటాకీస్ కౌలుకు తీసుకున్నను నెల్లూరులో కూడా మరొక పెద్దహాలును జిల్లాబోర్డుకు దక్షిణంగా వెంటనే నిర్మించదలచుకున్నారుకూడా. కొత్తఫిలిములు వచ్చేలోపు ఉన్నవిహాలున చేపట్టిన నెల్లూరులో యాపరియత్నాలకు కారణం. ఈకారణం తోనే 'భక్త శ్రీయాళ్' మున్నగు ఒకటి రెండు ఫిలిములనుకూడా జిల్లా డిస్ట్రిబ్యూషన్‌కొని తన హాలులు సిద్ధంకానందున పెట్టెలోపెట్టుకొనియున్నారు.

మొదట ఆలోచనలేకుండా కోవూరు, గూడూరులలో ప్రారంభించినా, నేటి నెల్లూరుహాలు ప్రయత్నంతో తక్కువరెండుహాలకూడా మంచి లాభసాటి బేరాలక్రిందకువచ్చినవి. ముఖ్యంగా రెడ్డిగారు సినిమా ఫీల్డులోకూడా గొప్ప అదృష్టజాతకులే నని అనుకుంటారు. ఆగాకనిపిస్తున్నవి.

• • •

సింహాపురివల్లి మొన్న గోపాలరెడ్డి తన కొడుకు వ్యాదేనిమయినిండి! నేను ఎ. సి. రెడ్డి తన పుత్రుడేయ్యాడని చంకలుకొట్టుకుంటున్నారు. కాని ఎవరూకూడా ఆమెను జాతెను కొంపగట్టిస్తామనేస్నేపికి పూనుకున్న పాపానపోవడంలేదు. ఇది అసలు వారితప్పుగాదు. దివాన్లతప్పు. ఏకీ ఒక స్పీకరు, ఒక పోలీసాఫీసరు వేసి సుందర బడితేగా!

టొంగాని మనలోమాట: రాఘవయ్య విన కుండా రహస్యంగా అడుగుతాను. హనుమంతరా! రాజకీయబాధితుల భూములకోడవతప్ప కాంగ్రెస్ పేరుతో ఏంపనిజరుగుతున్నదో కొంచంచెప్పు. కొండలు పిండిచేయటగినంత శక్తిమంతుడు అధ్యక్షుడు వుండీకూడా ఏదీ కార్యక్రమం?

పెద్ద సెక్రెటరీవుంటే ఆయన శాసనసభలో కాళ్ళాలు దిద్దుకోవడానికి చాలిపోదే. చిన్న సెక్రెటరీవుంటే ఆయన రాజకీయబాధితుల అర్జీలతోనే మునగానాం తేలవాంగావుండె. ఇక కార్యక్రమము ఏర్పరచేవారెరి?

• • •

చిట్రిగుంటలో లోకోషెడ్డు హెడ్‌క్లర్కు యస్. కృష్ణన్, షెడ్డులో వుద్యోగాలిప్పిస్తానని మధ్యలోయున వెంకటేశ్వర్లు, నక్కా కొండడు, వల్లా వెంకయ్య, పిలకా అప్పన్నలవద్ద వరుసగా 50, 42, 25, 40 రూ. లు లంచం తీసుకొన్నాడని, మద్రాసు స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యిన్స్పెక్టరు 6-12-47 తేది కేసుపెట్టగా, విచారించి యీ 11 తేది కృష్ణన్‌కు నెల్లూరు ఫస్ట్‌క్లాస్ మెజస్ట్రేట్ కోర్టు 6 నెలలు కఠినశిక్ష విధించింది.

• • •

మద్యపానానికి బదులుగా టానిక్ పేరుతో బహుళ వ్యాప్తిలోవుండిన శౌరిరాక్, గర్భరాక్, పరిసవరాక్‌లను మద్రాసు ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది.

• • •

క్రొత్త కలెక్టర్ మలయప్పన్ 16 తేది దవిలి భాదియతల్లో చార్జితీసుకొన్నారు.

• • •

నెల్లూరువాస్తవ్యుడు, పబ్లిక్‌ప్రాసిక్యూటర్ ప్రాక్టీసు చేయుచుండిన కొండదాసు శ్రీ రాములుగారు ఈ నెల 12 తేది దివంగతులైరి. ఏ త్రికాలం వీరిని రక్షించలేకపోయింది. (త్రికాలం క్షయ వ్యాధికి వీరు కనిపెట్టిన ఔషధం) వారి కుటుంబానికి మా సానుభూతి.

• • •

కుయ్యలో ఒకవ్యక్తి కొత్తపడిన కోతాలకే వుద్దేశంతో పాతపడినను 4000 కు అమ్మకోగా, అల్లూరునుండి చీట్లాట గ్యాంగిపోయి ఆ డబ్బు కాస్తా గెల్చుకొనిపోయారట. ఇట్లను గుల్లబడేకే యిలాటి జూదాలను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అపలనిరేదా!

• • •

అందర్‌గ్రౌండు గూడూరు కమ్యూనిస్టు సి. వి. సుబ్బయ్యను పోలీసు పట్టిన్వాడ పేకారంతో కొందరు కమ్యూనిస్టులు రాండ్రి మన పలుపై దౌర్జన్యంజరిపారట. ఈవార్త నిజమైతే పోలీసు ఏమిచర్యతీసుకొన్నది? ఇటువంటి దౌర్జన్యాలను కఠినంగా ఎదుర్కొనకపోతే జాతీయ వ్యతిరేకశక్తుల పట్టుకోడంలో పరిణామసహకారం ఏమాత్రంవుండదు.

• • •

కస్తూరిదేవి విద్యాలయానికి, స్వర్గీయ బెజవాడ చంద్రశేఖర రెడ్డిగారి సతీమణి అక్కమ్మగారు ఒక బీరువా, కొన్ని పుస్తకాలున్నూ; యల్లయపాళెం యువనాశ చంద్రశేఖర రెడ్డి, తన భార్య స్వర్గీయ అన్నపూర్ణమ్మగారి స్మృతి చిహ్నంగా ఒక బీరువా, కొన్ని పుస్తకాలున్నూ యిచ్చుటకు వాగ్దానముచేసిరి. ఇంకా విద్యాలయ విషయంలో శ్రీ చంద్రశేఖర రెడ్డిగారికి వేరే సంకల్పమునిద్దు. అది యిప్పుడుకాదు.

• • •

ఈ 19 తేది శనివారంనుండి నెల్లూరు టౌనులో బియ్యం 2 పౌన్నులు హెచ్చిస్తున్నారు. అంటే 10 పౌన్నుల బియ్యం, 2 పౌన్నుల ఇతర ధాన్యం యిస్తారన్నమాట.

• • •

వర్ధమాన సమాజ యాజమాన్యాన తిక్కన జయంతి 18 తేది సాయంత్రం 5-30 గం.లకు కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారధ్యక్షతన జరుగుతుంది. సాహిత్య ప్రాప శ్రీ దుర్భా శర్మగారు తిక్కన చిత్రపటము నావిష్కరించెదరు. చిత్రలేఖకు శ్రీ జె. కృష్ణమరాజుగారికి, తన తండ్రి లక్ష్మీనారాయణ రెడ్డిగారి పేర శ్రీ తి క్క వ ర పు రామిరెడ్డిగారు రూ 116/-లు బహూకరింతురు.

పై సమాజ అధ్వర్యాన, శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగా రధ్యక్షతన 19 తేది శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి వర్ధంత్యుత్సవం జరుగును. ప్రాఫెసరు సి. యస్. శ్రీనివాసాచార్యులు ఎం. ఏ గారు శ్రీ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిలవారి రూప పటమును ఆవిష్కరింతురు. శ్రీ చదలువాడ జయరామశాస్త్రిలవారు "వాఙ్మయము" అను విషయముపై వుపన్యసింతురు. అందరిని విచ్చేయుమని సమాజ కార్యదర్శి శ్రీ వెంకటసుబ్బయ్యగారు కోరుతున్నారు.

• • •

నీటిమట్టం:-

నెల్లూరు ఆనకట్టక్రింద	4- 3
పెద్దకాలువపారుదల	94
కనిగిరి రిజర్వాయరు	16- 4
సర్వేపల్లి రిజర్వాయరు	7- 2
నెలూరుచెరువు	13- 8

• • •

టౌను కలరా:- 2 తేదినుండి 16 తేదివరకు 23 మంది చేర్చుకోబడ్డారు. అరుగురు చనిపోయారు కువారం చావులు చాలాతక్కువ. ఆస్పత్రిలో కూడా తగ్గాయట. హనుమంతరావుగారికోటి డాక్టర్లు, స్టాఫ్ ఇస్పెక్ట ఎక్కువగావుంటే కలరావల్ల ఒక్కచావుకూడావుండదు అంటాము కలరారోగులకు రాత్రింబవళ్ళు వుపచర్యలుచేస్తున్న బాలిరెడ్డిగారు.

టౌనులో ప్లేగుకేసు 2 తేదినుండి 16 తేది వరకు 13 మందికిపోకింది, ముగ్గురు చనిపోయ్యారు.

• • •

జిల్లాలో కలరా, ప్లేగు కాలు:- 5-2-49 తేదితో అంతమయ్యేవారంలో జిల్లాలోని 22 గ్రామాలలో కలరా 164 మందికి తగిలింది. 92 మంది చనిపోయ్యారు. ప్లేగుకం 9 గ్రామాల్లో 34 గురికి సోకింది, 6 గురు మరణించారు.

• • •

కాంగ్రెస్ హైస్కూలుబోర్డు ప్రారంభోత్సవం 18 తేది పుదయం ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు గావించిరి. —కొరవ 9వ పేజీలో

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E.P. 334 of 48

Raj. Sub Court file S.C. 52 of 47

గుల్ బరాన్ఖాను ... —వాది.

గుర్రాల సీతారామయ్య ... —ప్రతివాది.

నోటీసు: యీనెంబరుకో పైప్రతివాది తాలూకు యీదిగువ తెలియపరచిన స్థిరాస్తిలు వేలం నిమిత్తం 15-3-1949 తేదికి సదరు కోర్టువారు వాయిదా వేసియున్నారు. పాడుకోదలచిన వారు సదరు తేదీని పగలు 11 గంటలకు హాజరయి సదరు వేలంలో పాడుకోవచ్చును.

షెడ్యూలు. రాజమండ్రి సబు॥ డి॥ లో చేర్న రాజమండ్రిబస్తీ మ్యునిసిపల్ డోరునెం 17/77 రు బ్లాకు నెం 1 రు T. S. నెం 78 రు వార్డు నెం 6 రు యిల్లుస్థలమునకు హద్దులు: (తూ) కొమ్మారెడ్డి సుబ్బారాయుడు, బ్రహ్మమూడి అయ్యరమ్మగార్లతాలూకు యిల్లుస్థలం (ప) కందుల బుచ్చిరామయ్యగారిస్థలం కొంత, మునిసిపల్ సందుకొంత, ఆనెం మల్లయ్యగారి స్థలంకొంత (ద) అముజాల వెంకట్రామాగారి స్థలంకొంతయున్ను, మొండేటి చిన్నమ్మస్థలంకొంతయున్ను (వు) చేపోలు వరదరాజులుగారి స్థలం.

యీహద్దులమధ్య చ॥ గ॥ 760 లకు స్థలం, యిల్లు, తలుపులు, ద్వారబంధంలు, పైకప్పు యీజీ మెంటు హక్కులవగైరాసహా దక్షిణంవైపు శ్రీ-వ వంతువాటాలో ప్రతివాదికివుండుకున్న 1/5 వంతు అనిర్దిష్టపువాటాహక్కును వేలంకాలబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

టి. వి. యస్. రామకృష్ణారావు,
వాదితరఫు వకీలు.

గూడూరులో ధర్మరాజుల తిరునాళ్ల

★

ఈ తిరునాళ్ళ ఆరేళ్ళ సంవత్సరములకొకసారి పెద్దఎత్తున మహావైభవంగా జరుగుతుంది. కావున యీ ధర్మరాజస్వాములవారి బ్రహ్మోత్సవములను అవకాశమును పోగొట్టుకొనక ఎల్లరురచ్చిందరలెను.

– కార్యక్రమణిక –

49 మార్చినెల	వారము	ఉత్సవము
2 తేది	బుధ	అంకురార్పణ ధ్వజారోహణం
3	గురు	తీర్థవాది
4	శుక్ర	ఎల్లలో రెక్కుడు
5	శని	పాండవజననము
6	ఆది	లక్కకోటుదహనం
7	సోమ	హిడింబకథ
8	మంగళ	బకాసురకథ ద్రౌపదీస్వయంవరం
9	బుధ	రాజసూయయాగము
10	గురు	మదశాల ద్రౌపదీవస్త్రాపహరణం
11	శుక్ర	తపస్సుమాను
12	శని	అరణ్యపర్వకథ
13	ఆది	విరాటపర్వకథ
14	సోమ	ఇట్టియుద్ధము
15	మంగళ	కీచకకథ
16	బుధ	ఉత్తరగోగ్రహణం
17	గురు	కృష్ణరాయబారం
18	శుక్ర	అలుగునిలుపుట ఇలావంతునిబలి
19	శని	దుర్యోధనవధ
20	ఆది	అగ్నిగుండము
21	సోమ	రథోత్సవము
22	మంగళ	ధ్వజావరోహణం
23	బుధ	పట్టాభిషేకము
24	గురు	విందులు

ప్రతిదినం మధ్యాహ్నం 2 గంటలనుండి భారత పురాణశ్రవణమున్ను, 8 తేది నుండి ప్రతిదినము మధ్యాహ్నం 4 గంటలకు వ్యాయం, సన్నాయి కచ్చేరీలుండును. —మా విలేఖరి.

కాలాన్ని అనుసరించి రేట్లు తగ్గించారు

రు 50 లకు కూడా ఒక ఫుల్ సెట్టు పండ్లు యివ్వగలరు.



ఇతరచార్జీలన్నీ తగ్గించారు

డా॥ కోరా — దంతవైద్యశాల, ట్రింకురోడ్డు నెల్లూరు

నేషనల్ లాడ్జి -- నెల్లూరు

భోజన, ఫలహార, నివాసాది అన్ని సౌకర్యములు కలవు.

ఆధునిక పరిశర శోభితమైన అతిథి గృహము

గొప్పవారంతా మా అతిథులు కావడమే మా ఆధిక్యతకు నిదర్శనము

లాడ్జింగు & బోర్డింగు - రెండూవున్నవి.

జె. వి. రమణారెడ్డి — ప్రొప్రయిటరు.

చిరంజీవి శివకుమార, సౌజన్యాదేవిగారల పెండ్లిమంటపం

16 తేది రాత్రి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి ద్వితీయ పుత్రుడు శ్రీ శివకుమారరెడ్డికి, మోపూరు రేబాల చినసుబ్బరామరెడ్డిగారి తనయ సౌజన్యాదేవికి జరిగిన వివాహసందర్భమున, 17 తేది కళ్యాణమంటపంలో జరిగిన కవిసమ్మేళనమున కవుల శుభాశీస్సుమములలో కొన్ని. —సంపాదకుడు.

ఆశీరక్షతలు

★

నవరత్నాల పసిండి బాసికముతో నవ్యాశయశ్రేణితో
కవితాగాన వియన్నదుల్ వారల ముత్యాలేరి నాసీనులై
జవరాలి స్నవనీతమానసను సౌజన్యాంబ చేపట్టి మా
శివనామాఖ్య కుమారరెడ్డి రహియించెన్ జిట్టినంసారియై.

పసుపుంగుంకుమ రేఖలందొలుకుచున్ బాసిల్లు రూపాలతోన్
పసరుంబ్రాయపు బచ్చ పచ్చని సిరుల్ వర్ధిల్లు వంశాలతోన్
బసరుందంపతులార! మీప్రథమ దాంపత్య ప్రవీయాత్రకున్
దనుపుంబట్టిరి బ్రహ్మబంధములతోన్ బ్రహ్మాయురారోగ్యముల్.

హొదలెన్నేదొక విందుమావిసితనంబున్ ధీరతాస్ఫూర్తి పీ
బ్రదుకుండేరి శుభప్రయాణమున సారథ్యంబుగావించి కీ
ర్తదమాయించి సుఖంబుగూర్పగలదన్నా! రాచరేబాల కా
రదసౌజన్య వధూటి! శ్రీశివకుమారా! రామరాణ్ణందనా!

వినుగన్నమ్మ సుదర్శనాంబిక దవాగ్నిస్వచ్ఛచారిత్ర మో
హనపుంబెండ్లి కుమారమూర్తివగు నీయాస్యంబునీక్షించి మో
సిన యంకంబుచెమర్ప ముద్దుగొని యాశీర్వాదముల్ సేసెడిన్
వినువీధిం గరమెత్తి పెండ్లికొడుకా ప్రేమప్రయాణప్రియా!

మొనమొన్నన్ జిరకాల దాస్యనిగళంబుల్ ద్రెంచుకొన్నట్టి మా
తన స్వేచ్ఛాయుగ భారతప్రజల దిద్దంబాదు మేల్పాత్రులం
గని వంశంబునకున్ స్వదేశమునకున్ గల్పింపుడానందమున్
గొనలుందంపతులార! పెద్దలశుభోక్తుల్ రక్షగావింపగన్.

రాజత్తిక్కవరాన్వవాయమునకున్ వన్నెల్ ప్రసాదించు దా
పూజీ భక్తులనుంగుమాత్రపితలన్ దోల్ సంతతింగాంచి, దీ
శేజస్సంపదతోడ చిన్నిగృహమేధీ! రామరాట్పుత్ర! శ్రీ
సౌజన్యాంబికతో సుఖింపుము సహస్ర బ్రహ్మకల్పాంతముల్.

వెలయుం బ్రత్యహమున్ సహస్రములుగా పెండ్లిండ్లు నర్దిక్కులన్
దొలి శ్రీరాముని పెండిలిందలచుచుండున్ దేశముల్ బుద్ధిమం
తుల వైవాహికముల్ ప్రశస్తిగనుచుండున్ లోకమూశించు న
త్ఫలమున్ గూర్పెడిగాక మీకలికిదాంపత్యంబుదాత్తంబుగన్.

నడువన్నేర్చిన పూంతోటవలె కన్యాకోటికిన్ జాతివా
తొడవై నీప్రణయాంకపీఠమున ప్రొద్దుల్ బుచ్చ నుత్సాహియై
యడుగుం జాడలపల్చె శ్రీ శివకుమారా! రాచరేబాలవం
గడపుంజక్కని చంద్రరేఖ! యెదపొంగం దాలిగీలింపుమా.

తిరిగిపోయినది గాంధీమందహాసంబు సౌదర్శనాంబికా సౌధసీమ
చవిజూచినది కవీశాన నానారసోత్కట కావ్యమధువు నీతండ్రిజిహ్వ
మెట్టివచ్చినది నీమేనమామలకాల పూరమౌ శాంతివికేతనమున
తపిసినందినవి పేదల జిహ్వకాంతల్ నీతల్లిగారి కెంజేతిరితి.

ఆహ మెఱుంగవి సంపదలాటలాడె.
పరిఢవిల్లినయది నీదువంగడంబు
కొదమసింహము దర్పించెదరు మీకు
చెప్పనేటికి మారట శివకుమార!

— జాషువ.

శ్రీ మంగళాశాసనమ్

అనసూయము, జయభారత
వినయ పతాకా త్రివర్ణ విలసన, మా మో
హనదాస గాంధి భగవా
నుని చిఱునగవోయితన్ మను కుటుంబములన్.

ఎవరీ విశ్వవివాహవేదిక సదా హేళింత్రు మాంగల్య దాం
దవు లాపుణ్యపురాణ దంపతులు సంధానింత్రుగా కెల్లెడన్,
శివసౌజన్య సతీవినీతులకు అక్షీణాయురారోగ్య ప
ల్లవ గార్హస్థ్యపదప్రసన్న సుఖవాల్లభ్యంబు లెల్లప్పుడున్.

వడలక పచ్చతోరణము, వాద్యములాగక, క్షేమదీపముల్
ముడుగక, వాకిటన్ పసుపుపూతలు మాయక, మంగళార్థముల్
నడుచు అదృష్టపూర్ణ భువనంబులనేలెడి వేల్పుజంట, లె
క్కుడుతమి మావధూవరులకున్ సవరింత్రు సమస్తకామ్యముల్.

జనకుడు, సత్కళాభిరత సంవిదుపాధి వరించి, గేయగా
యన రుచి నాహరించు హవిరన్న, మవర్యుషిలోక్తి సంహితా
వనముల పచ్చితేనెలు పిపాసలు తీర్పగ స్వాంతమొందు, ఏ
మనికి భజించెదో శివకుమార! కళత్రి సహానుచారివై.

కన్యవుగా పెరింగితివి కైవసమై సిరిసంపదల్ సుసా
మాన్యములైన యింటను, సుమంగలివై యరుదెంచినావు సౌ
జన్యసతీ! కళాసురభిజాతము సాంత్వన సాధుమాధురీ
స్తన్యము పిండునింటి, కిక ధన్యములౌ నుభయాన్వయంబులున్.

—రాయప్రోలు సుబ్బారావు.

కొత్త సంగతి

★

ఈవారంలో దిగుమతి

షారిన్ షర్టింగులు
కలకత్తా సిల్కు చీరెలు
రిబ్బన్ బార్డరు చీరెలు
కీలుగుట్టం చీరెలు
అవి
ఇవి
అన్నీ

భారతీ మార్టు
నెల్లూరు మద్రాసు

విటా ★ అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతకుష్ఠ—స్త్రీరజస్సు—యుతుకాలపు— యుతుబద్ధము—నడుమునొప్పి—విదళ్లేకుండుట—
ఋతుసమయ మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—

వెం సీసా రు 2—8—0 లు

సి ఆర్ గోపాల్ బ్రదర్స్ — ట్రంకురోడ్డు :: నెల్లూరు

7వ పేజి కొరవ

నెల్లూరు ముచ్చట్లు

- కాంగ్రెసభక్తుడైన పొట్లపల్లి గురప్పనాయుడుగారు ఎట్టేటుకు మద్దతు చేస్తున్నారా?
- "మధురకవి చక్రవర్తి" బిరుదానికి ఆక్షేపణ
- త్యాగరుకేసుల తంచనాలు.

గురప్పనాయుడుగారికి

ఆయ్యా! మీరు యిన్నో విషయాలలో పరిజ్ఞానం కలిగినవారు. ఎన్నో సంఘాలకు అధ్యక్షులుగా వుంటున్నప్పటికీ తోటివారైనా పరిపూర్ణమైన ఒకరాటికిందవడడానికి ఉపకరిస్తారేమోనన్న భ్రాంతితో యింతవరకు మిమ్ములనూర్చి వ్రాయడానికి సాహసించలేకపోయిన విషయం తమకు గమనించేవుంటారనుకుంటాము. ఇప్పుడు తక్కువలన్ని విషయాలను వదలి ఒక్క విషయాన్ని మాత్రమే పరిస్తాపిస్తాము.

యెస్టేటువారు ఉత్తర కోస్తాయిలను, పరువులు మేసే కందలం భగయిరా బంజరుభూములను నేటి జమీందారీ రద్దుబిల్లుకు వ్యతిరేకంగా రైతులవద్ద విరివిగా వసూళ్ళు తీసుకొని రశీదులుయివ్వకపోవడం ఆభూములు పాతకేదీలలో పట్టాలుయిస్తున్న విషయం తమకు తెలిసిందే.

మీరు ఆతాలూకాకు ప్రాయకులనుకుంటూ, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులైయుండి అట్టి యెస్టేటువారి ఆగ్రిమచర్యలను వ్యతిరేకించవలసి వుండగా అట్లు వ్యతిరేకించకపోవడమేగాక, వారి అన్యాయ- అక్రిమ- అవాచ్యచర్యలకు తోడ్పడుతూ ప్రజలకుద్రోహంచేయడం అత్యంత శోచనీయవిషయం.

ప్రస్తుతం సుమారు 1800 యకరముల విస్తీర్ణం గలమల్లకరమంకించెను ప్రీమియంతీసుకొని పట్టాలకు యిచ్చు కార్యక్రమములో మీరు రైతులను చెదిరించి యెస్టేటువారికి వుద్దకుగా వ్యవహరించి రైతులవద్ద కొంత డిపాజిట్లుగూడా తీసుకొని మీవద్ద వుంచుకొన్నారని, అభూమిలో 18 యకరాలు మీకుమాత్రం ప్రీమియంలేకుండా యిచ్చివేసుటలో మీకూ, యెస్టేటువారికి యేర్పడ్డ పరిణయకలహాల్లో కొంతకాలమిలంబనం జరిగిందేగాని లేకపోతే 40 వేల రూపాయలదాకా ప్రీమియం యిప్పటికి దప్పేటాకుచెల్లిపోయి పట్టాలకు యిచ్చి వుండేవారని తెలుస్తున్నది. అదీగాక మీఅలకి తీర్చి త్వరలో కథంతా నడిపివేయడానికి చూస్తున్నారనికూడ తెలుస్తున్నది.

న్యాయవంగారూ! అక్రమాలంచేసి ఆర్జించిన అంతపెద్ద జమీందారులేపోతున్నారు. ఇతరులెక్కన వాళ్ళకెక్కడ? ఎవరైనా మూటగట్టుకొని పొయ్యేదేమీలేదు. కావున ఈ కార్యక్రమములో యెస్టేటువారికి మీరు న్యాయపక్షమగానుండదనీ, ప్రజల డబ్బు కృషిగా దుర్వినియోగపడదని మామనవి. కేప్రయిట్టిపట్టాలు రద్దయిపోయినప్పుడు యింతమంది రైతులు డబ్బుగోల్పోయి వారిజీవనానికి అల్లాడిపోతారో? మాండి!

మీరు పెద్దవారైయుండి, తాలూకాకాంగ్రెస్ అధ్యక్షులైయుండి యిట్టి అక్రమాలు చేశారంచే కాంగ్రెస్‌ప్రభుత్వ యింత మట్టుకలిసిపోతుంటో గమనించండి! గతించినదినిపోనిచ్చి యికనైనా మీరు ప్రజాభిప్రాయాన్ని మన్నిస్తారనీ, యెస్టేటువారి అక్రమచర్యను నిరోధిస్తారనీ ఆసిస్తున్నాము. తాము అట్లు చేయలేకుండపోతే ప్రజ మాత్రం యిక మీ అక్రమాలనుమాన్తూ పూరుకోరనేది గూడా తాము గమనించవలసియుంటుంది.

ఈ విషయాలనుగూర్చివ్రాసిన వ్రాయుతున్న తరంగమేమిటో, యిందునుగూర్చి మీయభిప్రాయమేమిటో, ఒకేమాటు స్పష్టంగాప్రకటించి ఆపాలు లోలగింపురనీగూడా కోరుచున్నాము.

అట్లు మీరు ప్రకటించకపోతేఅక్కడలరిగే ఆక్రిమాల వివరణనుగూర్చి మేము ప్రకటించవలసియుంటుంది. ఈసలహాలు వ్యతిరేకంగా గాక తరువుంచినేనని భావిస్తారని మా నమ్మకం.

"మధురకవి చక్రవర్తి"

ఇది మొన్న రక్తతేది పోరుపరపు సుందర రామిరెడ్డిగారిని సన్మానించి వారికిచ్చిన బిరుదము. ఇందునుగూర్చిన వ్యతిరేకాభిప్రాయాలు, విమర్శలు, ఆక్షేపణలు అన్ని గమనించాము. నిన్న మొన్నటి కలిగావచ్చి, వారిని కొద్దిరచనలేకాదన్ని కావిరిరచనలు చేసి సమస్యలకు సంబంధించివనీ, ప్రజాపాహిత్య కోవిదులనీ, మధురరచనలని అందరూ ఒప్పుకొనేదే. కావున ఇక రెక్కిన ఆక్షేపణలన్నీ చిన్నవని లోపివేస్తూ, బిరుదప్రదానం అయినకు పోశానాన్నిచ్చి యెక్కువరచనలకు వారణం కాగలదని మనవిచేస్తున్నాము. కావున ఎల్లకూ అవ్యవధిందుయగాక, ఇకలాతురుపడిగకండి-

• • •

మోసగాడు?

కనుపాటి వెంకటసుబ్బారావు అనేవ్యక్తిని అమమానంమీద పోలీసు 4-2-49 వ నెల్లూరులో అరస్టుచేశారు.

ఇతనిది విజయనగరమంటాడు. ట్రంకురోడ్డు హోటల్లోల్లూసర్వరుగాగూడావుండేవాడు. అతనివద్ద ఒకచెక్కుబొక్కవున్నది. దాని కౌంటర్‌ఫయిల్సులో కొంతమంది వ్యక్తులకు వేలకొలదిచెక్కులు యిచ్చినట్లు వ్రాసివున్నది. ఇతనికి బ్యాంకిలో లెక్కాపక్కాలేదు. తనకు భూములున్నట్లు సృష్టించిన క్లాసు గూడాయున్నవి. ఇతనిపెట్టెలోచూస్తే కొంచెం పైనా కొన్నిపత్రికలందు రూపాయలనోట్లు కొన్నిస్టీకట్ట మధ్యలో అడ్డపైజులూ కత్తిరించిన ఉత్తకాగితాలుగలిగిన కట్టలున్నావున్నవట. తనకు కొందరు బాకీలు వున్నట్లు విశ్వామిత్ర సృష్టిపోగొట్టుకూడావున్నవి. తాను ఏకో ఒక ఆఫీసులో ఉద్యోగినవనికూడా తెలుకొరకుండిగ చెప్పాడట. ఇదంతా చూసిక్కి-కథ. కొంకటసిరి, కాచలి, కంచుకూరు, ఉదయగిరి కాలూకాలలో వీరు సంచరిస్తారట. ఇవన్నీచూడగా మోసగానికున్న సామర్థిక లక్షణాలుగా కనిపిస్తవి.

నోట్లు మారకంలోగాని, బంగారు (గిల్టు) మారకంలోగాని, యిటివిరల్లు మోసపోయినవారెవరైనావుంటే పైటకురండి. అట్టివారు పాత్రులుగా వస్తేకాని, కేసరస్తులక్రింపకుకారు. కావున ధనము పదవక్కిరలేదు. ఏ పాత్యంలేకుంటే అతనిని వదలిపెట్టరామా!

త్యాగరుకేసులు

ఇందుకూరుపేట త్యాగరుని నిషేధ పోలీసు 8 తేదిన బుగదేవిపేటలో-

4 సీసాలలో 20 పలాలు సారాయి, తప్పరి కారాలున్నందుకు కేసం రాజాను-

ఒక సీసా, మరికొంత సారాయి, పరికరాలు వున్నందుకు చాకలి బసవన్న-

ఒక సీసా సారాయితో గమళ్ళ బండ్లమను స్వామిని, యిరుగ్గుర్ని అరస్టుచేశారు-

చాకలి గంజాం వెంకడికద్ద 3 కానల వూట, ఒక సీసాలో సారాయి వుండేవది. పోలీసులు పోగానే ఆ దారులను పసిగట్టి కాలిక బుద్ధి చెప్పినాడు.

చింతారెడ్డిపాళెం:- గత నెల 31 తేది నెల్లూరు ప్రొహిబిషన్ పోలీసు పట్టుకోవ్వ, యిల్లపుచివనకెళింపాం, తానిగురవయ్య, యిందూరు రాయప్పగార్లకు నెల్లూరు సబ్‌మేజస్ట్రీటుగారు ఒక్కొక్కరికి వాలుగేసి మాసాలు కఠినకారాగృహశిక్షలు విధించిరి.

గూడూరు:-తే 9-2-49 ది M. D. I 494 బస్సును గోగినేనిపురంవద్ద గూడూరు ప్రొహిబిషన్ సబ్‌యింస్పెక్టరు సోదాచేయగా, కాశిహస్తి కాపురస్తులగు చిట్టేటి కృష్ణయ్యవద్ద 10 సారాయి సీసాలు చిట్టేటి అదెయ్యవద్ద 10 సీసాలున్నవి దొరకటంకలన వారిద్దరిని అరెస్టుచేశారు.

ఆత్మకూరు కమ్యూనిస్టుల శిక్షలు

పరిటాల వెంకటసుబ్బయ్యశెట్టిగారిని కొట్టిన సందర్భంలో విధించిన శిక్షలగూర్చిన అప్పీలులో డివ్యూటీకి లెక్టరు శిక్షలుతగ్గించి కాశపరెడ్డిచంద్రశేఖరరెడ్డి, యిందూరు యానాదిరెడ్డిగార్లకు వెరరు. 200 లుసూన్నా, చిద్దెలు రమణారెడ్డిగారికి రు. 150 లుసూన్నా జుల్మానామాత్రిము విధించిరి.

వ్యవసాయకూలీలస్థితి బాగుపడవలెను

ఆచార్య రంగా

వింధ్యాలతాలూకా వ్యవసాయకూలీకాంగ్రెసు ప్రథమ మహాసభ గత 32 తేది కనిగిరిలో జిల్లా వ్యవసాయకూలీకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకయ్యగారి అధ్యక్షులవఱుగింది. సభకు తాలూకా వివిధప్రాంతాలనుండి దాదాపు 500 మంది ప్రతినిధులువచ్చారు.

మహాసభను ప్రారంభిస్తూ ఆచార్య రంగాగారిలాఅన్నారు. "వ్యవసాయకూలీలు ప్రస్తుతం అనేక కష్టములు పడుతున్నమాట నిజం. వారికి కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట లేకుండా అయ్యాయి. నివసించుటకు గుడ్రమైన యిల్లులేవు. గ్రామాలలో ఆ యిరుకు గృహాలలో నివసించి అనేకరోగాలతో బాధలుపడుతున్నారు. మన జాతీయప్రభుత్వం వీరి దినస్థితిగూర్చి విచారించి పరిస్థితిచక్కదిద్దుటయే ప్రథమ కర్తవ్యంగా భావించింది. అందుచేతనే వ్యవసాయకూలీల స్థితిగతుల గూర్చి విచారించుటకు ఒక కమిటీని కేంద్రప్రభుత్వం నియమించింది.

"మరొక అభినందనీయమైన వార్త యేమంటే, ప్రపంచ కార్మికసంఘాలుకూడ మన వ్యవసాయకూలీల కష్టాలను గుర్తించారు. అందుచేతనే యిటీవల ధిల్లీకి ఆసంస్థ ప్రతినిధిలచ్చి మనదేశపు వ్యవసాయకూలీల స్థితిగతులగూర్చి మన ప్రభుత్వంతో సంప్రదించాడు. మన వ్యవసాయకూలీ కాంగ్రెసు బెరఫున, అఖిలభారత రైతుకాంగ్రెసుతరఫున వారికి మేము మెమొరాండం సమర్పించాము. ఆమెమొరాండంలో, వ్యవసాయకూలీల వేతనాలు పెంచవలసినదనీ, వారికి గృహవసతులు, ఆరోగ్యకరులు కల్పించవలసిందనీ, ముఖ్యతనపుభీమా, నిరుద్యోగభీమా, మరిలాంటి సౌకర్యములు ఏర్పాటు చేయవలసిందనీ, వారిపిల్లలమ ఉచితంగా విద్య నేర్పవలసిందనీ మందలాగు వ్యవసాయకూలీల ఆర్థిక వృద్ధికి అవసరమైనవి సూచించితిమి."

"వ్యవసాయకూలీలకు కాపాచ్చువేతనములుయిచ్చుటకు వీలుగా రైతుకు యిచ్చుధాన్యం ధరపెంచవలసిందని కాంగ్రెసుకూడా రైతులొక్కి, వ్యవసాయకూలీలొక్కి- అభివృద్ధి ఒండొరులపై ఆధారపడి యున్నవని, కాబట్టి రైతులు, వ్యవసాయకూలీలు పరస్పరసాహాయ్యసహకారములు పెంచుకొనియుండాలని ఏకంగా ధాన్యమునకు కాపాచ్చుధరపొందుటకు కృషిచేయవలసిందని తీర్మానించాము."

—ఏ పత్రికనుండి?

నర్సాపురం డి॥ ము॥ కోర్టులో

S.C. 511 of 1947 E.P. 299 of 1948

కొడ్డిపట్ల మాణిక్యంగారి కక్షిదారు —వాదులు
నిడదవోలు అప్పలస్వామి కక్షిదారు —ప్రతివాదులు

-: కేలంకాబడిన స్థిరాస్తివివరం :-

యిరిగుడి పెద్యాలు దాఖలా ఆస్తి సైకోర్టు వారి డిక్రీదుట 21-3-49 తేదిన పూర్వాహ్నం 10 గంటలు లగాయితు కేలం చేయబడును గావ కాబట్టి సదరు ఆస్తిని కొనదలచినవారు వచ్చి పాడు కొనవచ్చును. సదరు ఆస్తిని గురించి తెలుసుకొనవలసిన వివరములను గురించి వాద్దులతరపుకీలుగారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరం:- పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా పాలకొల్లు గ్రామంలోని అంబటి చెల్లయ్య ప్రతివాదులు పంచుకొనగా ప్రతివాద్దు తాలూకు రాబడి ప్రతివాద్దుకు పూర్తి అయిన హక్కు భుక్తములు గల కేలం అయ్యే స్థిరాస్తి వివరం.

మున్సిపల్ యిరాం మేరకు రసీదు సర్వే నెం 68/4 లలోని యిల్లు స్థలములుగూడులు కొట్టులున్నా తూర్పు కలికెడ్డి అప్పన్న యిల్లు స్థలం అ 44 లు దక్షిణం కాలవిధి అ 20- అం 8 లు పడమర అంబటి చల్లయ్య వాటాయిల్లు స్థలము అ 41 అం 10 లు పుత్తరం బంగారు రంగరాజుగారు వగైరాలోట స్థలము అ 32 అం 2 లు యీ మూడ్డులమధ్య చతురం గజములు 101-1-27½ లు స్థలం యిందులో మ్యునిసిపల్ రెక్కు దాఖలా 1-వ వార్డు నె 413, 413 క్లు గల పెంకుటియిల్లు, తల్పులు, ద్వారబంధములు, వైకప్పు, పలవట్టములు సహా:

మరా:—సదరు ఆస్తిని రు 300-0-0 లకు తే 15-3-44 దిన కొండా వీరభద్రుగారుకాకేన సీదల అప్పలస్వామివగైరాలు క్రాయించియిచ్చిన అస్వాధీనపు తనఖా దస్తావేజులతాలూకు అసల్ ఫాయిదాలు యిమ్మనుకొనేపద్ధతిని పర్చ్-రహాటకు 500-0-0 లకు పాటబరుగును.

జన్మలమడుక కామేశ్వరరావు,
(నర్సాపురం) వాదితరపుకీలు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

Guntur D. M. C. O. S. 620 of 47
E. P. 413 of 48

షేకు మహబూబీ మైనా॥ తండ్రి షేకు సుల్తాన్ సాహెబ ... —వాది.
షేకు ఖాశింసాహెబు వగైరాలు —ప్రతివాద్లు

యీనెంబరులో వాది తరపున పి, శి, ప్రతివాద్లు తాలూకు స్థిరాస్తిని కేలంకు తీసుకొనిరాగా పి, శి, ప్రతివాదులుకు శేలు నోటీసులు నిమిత్తం 3-3-49 తేదికి వాయిదా వేశారు గావ మీరు ఆక్షేపణలున్న వాయిదారాడు పగలు 10 గంటలకు యీ కోర్టువారికి హాజరై తెల్పుకోవలయును. లేనిపో యెడ్డుపక్షాన కేయ్యడం మిమ్మలను యిచ్చి పార్టీచేసి దావా తీర్మానించడమని తెలియజేసి యుండ మయినది.—

తిరుపతి 11-2-49. } యం. ఎస్. నారాయణరావుగారి, వాదివకీలు.

తిరుపతి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 477 of 48

పెద్ద అప్పారావు ... —వాది.

(1) ఏ. వి. చలపతిరావు (2) ఎ. వి. వెంకటసుబ్బయ్య - పార్థ-వెంకటగిరి —ప్రతివాదులు.

లేఖ పైదావా రు 268-8-0 లకు ఎగా నెంబరునాది ప్రతివాదులుపై దావా దాఖలుచేయుండగాయుండు పదయివియ్యై మీరు ఆక్షేపణయున్నయెడల తే 23-2-1949 ది పగలు 10 గంటలు యీ ఆఫీసు డి ము॥ కోర్టు యిందుట హాజరై తెల్పుకోవలయును. లేనియెడల మిమ్మలను యిచ్చి పార్టీచేసి దావా తీర్మానించడమని తెలియజేసి యుండ మయినది.—

తిరుపతి 11-2-49. } యం. ఎస్. నారాయణరావుగారి, వాదివకీలు.

కుష్ఠు * బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు — బొల్లివ్యాధు లకు ఇతర చర్మవ్యాధులకు గ్యారంటిగా పనిచేయుచున్నవి—

మా ఔషధరాజములే!

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)

H.O. గోపాలపురం, (వయా) కొవ్వూరు — తూ॥ గోదావరిజిల్లా.

—: బ్రాంచిఆఫీసులు :—

(1) నెల్లూరు - (2) విజయవాడ - (3) ... (4) ... - R S. (5) ... (6) ... (7) ... - U. P.

ప్రఖ్యాతి చెందిన

లక్ష్మి సుగంధ వక్కపొడి



అన్నిచోట్ల దొరుకును

లక్ష్మీ బీటల్‌నట్ వర్క్సు

బ్రిడ్జిరోడ్డు — నెల్లూరు

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

... రూ. 7—0—1

డాక్టరు బొమ్మా ... (పక్షవాత స్పెషలిస్టు) ... - నెల్లూరు

ఈ లేనుంచి చౌకబేరము

ఇది సమయము

క్రొత్తరకాల చీరెలు

పట్టు—నేత

యింకా

అన్నివిధాల స్వదేశీరకాలు

రంగులు క్రొత్తవే — రకాలూ క్రొత్తవే

రండి!!

రామకృష్ణా వస్త్రాలయము.

ప్రొప్రయిటరు: రాయవరపు జగన్నాధం

... రోడ్డు — నెల్లూరు

రత్నపురుషలేహ్యం

ఆంధ్రదేశ మునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.

ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి

50 సం॥లుగా లోకప్రఖ్యాతి చెందిన

మదనమంజరి మాత్రలు

ఈ మాత్రలు ... వెల రు 1-4-0 రూ.

రసునవిలాసిని

... వెల రు 1-4-0 రూ.

మదనమంజరి ఫార్మసీ,

184, ... — మద్రాసు.

పెండ్లిపిలుపు

★

రేపటి మీయింటి శుభకార్యానికి యీదినమే దిగిన మా నూతనవస్త్రాలతో వధూవరుల నలంకరించండి

★ పట్టు రకాలు

★ నేత రకాలు

★ బెంగుళూరు

★ బెనారసు

★ సేలం

★ కోయంబత్తూరు

★ మధుర

★ వెంకటగిరి

వన్నె వన్నెల రంగులతో సరికొత్తడిజైన్లతో దిగినవి

అలస్యమెందుకు!

రండి !!

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు :: నెల్లూరు

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 4 of 1949

In the matter of the will of Adapala Venkatanarasa Reddy alias Abbireddy —(Deceased)

అడపాల ఆదెమ్మ —పిటీషనరు.

(1) అడపాల శ్రీదేవమ్మ (2) ఆ మస్తానమ్మ మైనరు అయినందున గార్డియన్ 1-వ రెస్పాండెంటు అడపాల శ్రీదేవమ్మ (3) అడపాల శేషమ్మ (4) ఆ కౌసల్యమ్మ (5) ఆ సుశీలమ్మ 4, 5 మైనర్లు అయినందున గార్డియన్ 3-వ రెస్పాండెంటు అడపాల శేషమ్మ (6) అడపాల సుబ్బారెడ్డి (7) ఆ వెంకటకృష్ణారెడ్డి —రెస్పాండెంట్లు.

యీనెంబరు పిటీషనరు భర్తయగు అడపాల వెంకటనర్సారెడ్డి [ఫురఫ్] అబ్బిరెడ్డిగారు తే 22–7–1948 దిన వీలునామావ్రాసి రిజిష్టరు కాబడినదరువాత ఆయన కాలంచేసినందున సదరు వీలునామాను బట్టి తనకు ప్రొబేటు సర్టిఫికేటు యిప్పించవలసినదిగాకోరి యీ కోర్టులో పిటీషన్ దాఖలు చేయబడినందున నోటీసుకూగాను తే 7–3–1949 దిని వాయిదా వేయబడివున్నది. ఆక్షేపణలున్నవారు పైవాయిదావాడు పుదయం 11 గంటలకు కోర్టుకు హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది.

కాకుతోట రామారావుగారు,

పిటీషనరుప్లీడరు.

ఒంటెద్దుబండి అమ్మకం

★★★★★★★★★★★★★★★★★★★

మధ్యసైజు ఒంటెద్దుబండి—

ఎద్దుతోసహా అమ్మబడును

దూబగుంట పద్మనాభరావు,

రామలింగాపురం — నెల్లూరు.

శాస్త్రీయ ఆయుర్వేద పేటెంటు ఔషధములకు..

క్షీరసముద్రం ఫార్మసీ

రాజమండ్రి

పల్లెటూళ్లు

చినవాగంపల్లె

6 తేది మధ్యాహ్నం 60 యిండ్లు అగ్నిప్రమాదానికి గురియైనవి. షుమారు 20 వేలు నష్టముంటుంది. 6 సంగల బాలికకుంపటిలో మరణించడంగూడా జరిగింది. ప్రమాదానికి గురయిన యిండ్లన్నీ పేద రైతుకూలీలవి. ప్రభుత్వం వెంటనే ఆదుకోవలెను. —యస్. లక్ష్మయ్య.

అంబవరం కొత్తపల్లె

జనవరి 30 తేదీ కావలి ... సారాయి ... మునిసిఫ్ ప్రభృతులు ప్రొహిబిషన్ వారికి పట్టియిచ్చారు. తర్వాత ఆదినియిల్లు సోదా చేయగా 6 సీసాల సారాయి చిక్కింది. —బి. వి.

మదనూరు (ఒంగోలుతా॥)

జనవరి 29 తేది శ్రీ ములుకు జ్వాలా నుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన జరిగిన సాధారణ సభ్యుల సమావేశంలో యువజన గ్రంథాలయానికి అధ్యక్షులుగా యస్. వి. సుబ్బారెడ్డిగారిని, కార్యదర్శిగా క. వెంకటేశ్వర్లుగారిని ఎన్నుకొనిరి. —బి. వి.

ముత్తుకూరు

జనాభయందు ... పంచాయతీ కేంద్ర మనిపించుకోగలిగినా? విద్యావిధానంలో అడుగంటుచున్నది. విద్యాదాతలు ఒక మిడిల్ స్కూలన్నా నెలకొల్పి ప్రజలబాధలను తీర్చుమని కోరుచున్నాను. —విద్యార్థిమాని.

హోసూరు (సేలంజిల్లా)

గతనెల 8 తేది తాలూకాఆంధ్రమహాసభవార్షిక సమావేశం జరుపబడింది. నూతనంగా కర్నాటక సమితివారు భాషాప్రయుక్త రాష్ట్రవిభజనకు సమర్పించిన నివేదికను ఖండించుచు తీర్మానించారు. —రాజ.

కనిగిరి

మాతాలూకా తహసీల్‌దారుగారు ట్రాన్సుఫరు అనగానే పేదరైతులంతా దిగులుపడ్డారు. వారి దీనత్వంమాడలేక భగవానుడు ట్రాన్సుఫరు ఆపించాడు. పేదసాదా వంకలుకట్టుకున్నారు. ఇలాంటి మహనీయులు నూటికొకరైనా వుండరు. —పేదరైతు.

వీరరాఘవునికోట

రాళ్ళపాడు ప్రాజెక్టు యీశాన్య ప్రాంతీయ రైతుసంఘ కార్యవర్గసమావేశము గతనెల 9 తేదిని జరిగింది. మహాజనసభనుజరిపి రాయబారవర్గమును ప్రభుత్వమువద్దకు పంపవలసినట్లు తీర్మానించుకొన్నారు. —బి. వి.

సైదాపురం

గాంధిజీ ప్రథమవర్ధంత్యుత్సవం అతివైభవంగా జరిపారు. శ్రీ జి. రాజగోపాలుగారి అధ్యక్షతన సభజరుపబడినది. —బి. వి.

పొదలకూరు

ఒక గొర్రె రెండుతలలుగల గొర్రెపిల్లను ఈనినది. దానికిరెండు ఒకవైపు రెండుకండ్లు. ఒకవైపు ఒకకన్ను ఎనిమిదికాళ్ళు రెండు నడుములు కలిసి అతికించబడినట్లు ఉన్నది. పిల్ల పుట్టి చనిపోయినది. తల్లి సురక్షితముగనున్నది.

ఆహా! ఎంత విచిత్రముగనుండి ప్రకృతి!

—...

చర్లోపల్లి

దారి ... మాపూరికి రోడ్డునిర్మించిన శ్రీ ప్రభుత్వంవారికిని, ... కృషిచేసిన ... పెద్దా రామసుబ్బారెడ్డిగారికి, పెదమాల బలరామిరెడ్డిగారికి, చెమ్నూరు వెంకటరెడ్డిగారికి మా కృతజ్ఞతాభివందనాలు. —పౌరులు.

దోర్నవాగు కాలువ

దాదాపు ... రైతులు ఎకరికి నష్టంలేకుండా దోర్నవాగునుండికాలువతీసుకుంటే రాజాగారి ... పూడ్చేస్తాము అని బెదిరిస్తున్నారు. ... కల్పించుకొంటే, అడిమంచివారికి ఆకలిబాధతో మాడి చావకుండాకే జమీందారులు. ఇంకా ... దౌర్జన్యాలు ... భగవంతుడే! —పేదరైతులు.

రేబాల

పలావుబియ్యం పదహారుకిలోరాల మూడుశేర్లలో పండినట్లు భగవంతుడి చిట్టాలో లెక్క మాఫుడున్నది. గవర్నమెంటు లెక్కల్లో దీనికి పరిహారమున్నదా చూడండి. —...

స్వీకారం

కర్షక

మేనేజింగ్ ఎడిటరు: వాసిరెడ్డివెంకయ్యగారు. సంపాదకులు: బండ్లమూడి శివరామకృష్ణ, ఉదతా వెంకటేశ్వర్లుగార్లు. కార్యస్థానం: అరండల్ పేట, గుంటూరు. సాలుసరిచందా 10-0-0 విడిప్రతి 0-3-0 లు. ప్రచురణ ప్రతిఆదివారం.

ప్రారంభ, ద్వితీయసంచికలు మాకార్యాలయం చేరాయి. వున్న పత్రికలలో నెలకొన మారుమూల గ్రామాల్లో పడివుండేరైతుల హక్కులను, కోర్కెలను ప్రచారంచేసేది అరుదు. వున్న జనసంఖ్యలో ఎక్కువసంఖ్యాకులు పల్లెటూరిరైతులు కావున, వారి నిత్యజీవిత సమస్యల తీసుకొని ఆందోళన చేయుటకు 'కర్షక' లాంటి పత్రికల అవసరం ఎంతోవుంది. రైతుసేవకుపూనుకొన్న యీ వారపత్రికకు మా శుభాకాంక్షలు అందజేస్తున్నాం. —సంపాదకుడు.

రైతుపంచాంగం

— గమనిక —

1949 ఫిబ్రవరి తే 12 దీనుండి మార్చి 13 తేదీ వరకు, కుంభమున రవి ఫలాలు ... అనారోగ్య ... పాలకుల మార్పు. ఇత్యాది విషమపరిస్థితులు-

ఫిబ్రవరి

19 శని సప్తమి, సా॥ 6-39 గం॥ వరకు

20 ఆది అష్టమి, సా॥ 6-53 గం॥ వరకు

21 సోమ నవమి, సా॥ 5-43 గం॥ వరకు

22 మంగళ, దశమి, సా॥ 6-6 గం॥ వరకు

23 బుధ ఏకాదశి, సా॥ 6-59 గం॥ వరకు

24 గురు ద్వాదశి, రాత్రి 8-21 గం॥ వరకు

25 శుక్ర త్రయోదశి, రాత్రి 10-3 గం॥ వరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

డాక్టర్ సంపత్స్ చర్మరంజన్ (రిజిస్టర్డ్)

చర్మరోగములకు

చర్మరంజన్ డిపో నెల్లూరు

షాపులు, సంస్థలలోని పనివారల రక్షణార్థం ప్రభుత్వ చట్ట వివరణ.

సెక్షన్ 1: ఈ ఆక్టు మద్రాసు రాజధానిలోని అన్ని మునిసిపాలిటీలకున్నూ అన్ని మేజరు పంచాయితీలకున్నూ తే 1-1-49 నుండి వర్తించును.

మరిన్ని యింకా వాటికి యిష్టమువచ్చిన ఇతర ప్రదేశములకుకూడా వర్తింపచేయుటకు గవర్నమెంటుకు అధికారముగలదు.

సెక్షన్ 2: ఈ ఆక్టులో "బిడ్డ" అనగా 14 సం॥ వయస్సు పూర్తికానివారు అని అర్థము. "సంస్థ" అనగా వ్యాపారసంబంధములో వసుపు ఒక సంస్థ, షాపు, ఫలహారహోటలు, సినిమా, యివన్నియు చేరును.

"షాపు" అనుమాటలో, వ్యాపారసంబంధములో గొనుగోలుదార్ల అవసరములు తీర్చుటకు వ్యాపారము జరుపుప్రదేశము అని అర్థము. మరిన్ని అందుకు సంబంధించిన స్టోరురూములు గొట్లు గిడ్డంగులు యివన్నియు యీమాటలో చేరును.

"వారము" అనగా శనివారము అర్ధరాత్రి మొదలు ఏడు రోజులువరకు కాలము వారము.

"యువకుడు" అనగా 14 సం॥ పూర్తికాలు ఉన్న 17 సం॥ పూర్తికానివారు అని.

సె 4: షాపు లేదా సంస్థయొక్క మేనేజిమెంటు స్థానములో, ట్రావిలింగుపనిమీద, వాచరుపనిమీద వుండువారికిన్ని గనులలోవుండువారికిన్ని సంరేలు లెంగన్సు పెట్టుకొనువారికి, ఫ్యాక్టరీ ఆక్టు వగైరా యితర పిర్లైవాఆక్టులు నిర్ణయించబడినపనివారికి, యీఆక్టు అన్వయించదు. మరిన్ని ఈఆక్టు 7. 13. సెక్షన్లలో చెప్పబడిన ఏదిగాని ఆసుపత్రిలు, మందులుషాపులు, న్యాక్సీలకు సంబంధించిన హోటల్లకు అన్వయించదు.

5.-6. సెక్షన్లు:— ప్రభుత్వము ఈఆక్టును ఏసంస్థకుగాని తొలగించుటకు అధికారంకలదు.

7. సెక్షను. ఈఆక్టుయొక్క రూల్సులో షాపులు తెరచుట మూయుటకు ఏర్పరచిన కాలనిర్ణయమునకు భిన్నముగా ఏషాపునుగాని ముందుగా తెరచుటగాని ఆలస్యముగా మూయుటగాని చేయరాదు. అయితే మూసివేయవలసిన వేళలో చేరగాహ్లు చేరములో వున్నప్పుడు కాలుగంట ఆలస్యముగా షాపుమూయవచ్చును.

షాపులు మూయుట తెరచుట కాలనిర్ణయము గవర్నమెంటువారు విచారణమీద ఆయాప్రదేశముల ననుసరించి ఒక్కొక్కప్రదేశములో ఒక్కొక్క రీతిగా కాలనిర్ణయము చేయవచ్చును.

సెక్షను 8. పై 7 వ సెక్షనులో చెప్పినకాలము మేరకు ఒక ప్రదేశములో షాపులు మూసిన పిమ్మట ఆ ప్రదేశములో ఆరకము వ్యాపారమును ఎవరుగాని ఆషాపులకు పక్కనగాని వీధిలోగాని అదేమాదిరి వ్యాపారము జరుపరాదు. వార్తాపత్రికలు విక్రయించువారికి ఈసెక్షను అన్వయించదు.

9. సెక్షను. యేషాపులోగాని యేనౌకరినిగాని ఒకరోజులో 8 గంటలకు జాస్తిగా పనిచేయనివ్వరాదు. మరిన్ని ఒక వారంలో 48 గంటలకు మించి పనిచేయనివ్వరాదు. అయితే పని జాస్తిగా వున్నప్పుడు వారములో 50 గంటలకు మించకుండా లేదా యేఒక రోజుగాని 10 గంటలకు మించకుండా అదన జీతంమీద పని తీసుకొనవచ్చును. షాపులో పనివాడు రోజులో 4 గంటలు పనిచేసిన పిమ్మట కనీసము ఒక గంటకాలము విరామముండవలెను.

10. సెక్షను. షాపులో నౌకరిచేత పనిచేయించుటలో విశ్రాంతి గంటయున్న అతడి పనికాలము 8 గంటలు మొత్తముమీద యేరోజుగాని 12 గంటలకాలము వ్యవధిలో అతడి డ్యూటీ కాలము పూర్తికావలెను.

11. సెక్షను- 1, ప్రతిషాపున్నూ వారములో శెలవుగా నిర్ణయించుకొన్న ఒక రోజున షాపును పూర్తిగా మూసివేయవలెను. ఆట్టిరోజును బోర్డులో వ్రాసియుండవలెను. అట్టినిర్ణయపు శెలవు రోజును 3 మాసములవరకు మార్చుకొనకూడదు.

2. షాపులో ప్రతినౌకరికి వారములో పూర్తిరోజు శెలవుగా యివ్వవలెను. అయితే వారములో 6 రోజులకు తక్కువగా పనిచేసినవారికి యిది అన్వయించదు.

3 పైచెప్పిన శెలవుగాకుండా వారములో యేదో ఒకరోజు మధ్యాహ్నముమొదట అర్ధరోజు శెలవుయివ్వవలెననట్లు గవర్నమెంటువారు వుత్తరువుచేయుటకు అధికారముకలదు. పైవిధముగా అర్ధరోజుకూడా అధనముగా శెలవు యివ్వవలసినట్లు గవర్నమెంటువారు ఏర్పరచిన సందర్భములో, ఆట్టి అర్ధరోజు సదరు షాపుశెలవుగా మూయబడు నిర్ణయరోజుకు వెంబడి పూర్వపు అర్ధరోజుగా వుండవలెను. గవర్నమెంటువారు పై శెలవున ఒక్కొక్క రకముషాపుకు ఆయాకాలముకు తగినట్లుగా కాలనిర్ణయము చేయవచ్చును. పై చెప్పిన శెలవునిర్ణయ కాలమును బోర్డు వ్రాసి తగిలించవలెను. ఆకల 3 మాసములలోగా దానిని మార్చుకుకులేదు. పై చెప్పిన విధముగా షాపు మూయబడినకాలములో దానియొక్క నౌకరికి యివ్వవలసిన జీతమును తగ్గించుటకులేదు.

సె. 12. యీక్రింద 13 మొదలు 16 సెక్షన్లు షాపులుగాని సంస్థలకు అన్వయించవలెను.

సె. 13 యీ ఆక్టు 7 దవ సెక్షన్లో చెప్పబడిన దంటపుషాపులుగాకుండా సంస్థలకు వర్తించును.

14. యీఆక్టు 9 దవ సెక్షన్లో చెప్పబడిన దంతెము షాపులుకానట్టి సంస్థలకు వర్తించును.

సె. 15. యీఆక్టు 10 దవ సెక్షన్లో చెప్పబడిన దంతెముషాపులు కానట్టి సంస్థలకువర్తించును.

సె. 16. యీఆక్టు 11 దవ సెక్షన్లో చెప్పబడిన దందముషాపులుకానట్టి సంస్థలకువర్తించును.

బిడ్డలు, పసివారు, నౌకరి.

17. సెక్షను- యేసంస్థలోగాని 14 వయస్సు పూర్తికానివారిని పనిలోవుంచరాదు.

18. సెక్షను- 14 పూర్తికాబడి 17 పూర్తికాని వయస్సుగల పసివారివల్ల సాయంకాలం 7 గంటలకుపైన వుదయం 6 గంటలలోపల (అనగా రాత్రివేళ) పనిచేయనివ్వరాదు.

సెక్షను 19. పైచెప్పిన 17 వయస్సు పూర్తికాని పసవారివల్ల యేసంస్థగాని ఒకరోజులో 7 గంటలకు జాస్తిగా లేదా వారములో 42 గంటలకు పైగా పనిచేయనివ్వరాదు.

ఆరోగ్యం- క్షేమము

20. సెక్షను. ప్రతిసంస్థయున్నూ కాలవ పాయిఖానా యిలాటి మురుగుడు వాసనలు లేకుండా పరిశుభ్రముగా వుండునట్లు చేయవలెను. వాటిని తగినట్లుగా రూల్సుమేరకు శుభ్రపరచుము సున్నముకొట్టి రంగులువేయవలెను.

21. సెక్షను, ప్రతిసంస్థయొక్క ఆవరణమున్ను వెలుతురు చక్కగావుండవలెను.

22. సెక్షన్, యేసంస్థలోగాని పనిచేయు గంటలలో వెలుతురు చక్కగా వుండులాగు దీపములు యేర్పరచవలెను.

23. సెక్షన్, ప్రతిసంస్థలోను అగ్నిభయమును నివారించుటకు అవసర యేర్పాట్లు చేయవలెను.

24 ఇన్స్పెక్టరు వృత్తివృమీద అపీలుచేసుకోవచ్చును. అపీలుతీర్పు శాశ్వతముగా వుండవలెను.

—[గౌరవ బరువారం]

మైకా వేస్టుగుట్ట యేలం

నెల్లూరు సబార్డినేట్ జడ్జివారి కోర్టులో.

అసలు నె 41 of 1948 కు.

ఆదూరు రామసుబ్బమ్మ వగయిరాలు — వాదులు.

ఆదూరు సిద్దయ్య వగయిరాలు — ప్రతివాదులు.

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా తోగిపల్లి గోత్రియంలో ప్రస్తుతం 4-వ ప్రతివాదియగు ఆదూరు సుందరయ్య 1-వ ప్రతివాదియగు ఆదూరు సిద్దయ్యవల్ల కౌలుకుపొంది పనిచేయు గలుక్కోమయునువద్దవుండు మైకావేస్టుకుప్పను తే 27-2-1949 దిన [ఆదివారం] తోగిపల్లి గ్రామములో రచ్చవద్ద వుదయం 10 గంటలుకు యేలం వేయబడును. పాటపెట్టువారు ముందుగా కమీషనరుగారివద్ద రు 50-0-0 లు ధరావత్తుకట్టి పాటపెట్టవలెను—

—కోట శ్రీనివాసరావు . కమీషనరు.

బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన సహాయార్థం

25-2-49 శుక్రవారం మహాశివరాత్రి టౌనుహాలులో

రాత్రి 8—30 గంటలకు నెల్లూరు నాట్యమండలిచే

★ నారాజి ★

అను చరిత్రాత్మకమైన నాటకమును నూతన దృశ్యములతో ప్రదర్శింపబడును.

—: ముఖ్య పాత్రలు :—

కళాధరుడు:	టి. వి. రమణారెడ్డి	హర్షవర్ధనుడు:	సోమిశెట్టి నరసింహం
ఉగ్రసేనుడు:	యం వి. రెడ్డి	గ్రహవర్మ:	యం. విశ్వనాథరెడ్డి
దాసుడు:	చంద్రశేఖర్	రాజ్యశ్రీ:	శ్రీమతి సుబ్రమణ్యకుమారి
పోరమాలుడు:	మన బుల్లా	కమల:	శ్రీమతి చంద్రకాంతం

అందమైన ఆర్కెస్ట్రా రమ్యమైన పాటలు డాన్సు.

రేట్లు పన్నుతోసహా: రు 5-0-0, 3-0-0, 2-0-0, 1-0-0.

టిక్కెట్లు కృష్ణా & కోలో దొరుకును. —యం. చిన్నారెడ్డి, ఆర్గనైజరు.



— క్షీరబల —

పక్షవాతము . రక్తవాతము . కీళ్లనొప్పులు మొదలగు సమస్త వాతవ్యాధుల పోగొట్టును.

కల్యాణశమము — నెల్లూరు

~~~ ధాతువృద్ధికి ~~~

★ ఆనందరసాయనము

★ సీసా 1-కి రు 5-0-0 లు

పి. ఆర్. గోపాల్ బ్రదర్సు,

ట్రంకురోడ్డు—నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, రత్నంమొదలివీధి, సైదాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 16, వుగాయపిళ్లైవీధి, తెప్పకుళం. P. O

అన్ని మందుంషాపులలోను దొరకును.

— గ్యారంటీ —

రేడియో రిపేర్లు — బ్యాటరీ చార్జింగు

లౌడ్‌స్పీకరు యేర్పాట్లును

* వీనస్ రేడియోసర్వీస్ *

ట్రంకురోడ్డు నెల్లూరు.
~~~

వార్తాలహరి

భారతరాజ్యాంగ పరిషత్తు తుదిసమావేశం మార్చి 15 తేది ప్రారంభమై ఆగష్టు 15 తేది అంతమవుతుందట.

• • •

ఆర్థికపరిస్థితి క్లిష్టం గావున్నందున ప్రభుత్వంలోవున్న విదేశీయులను నిల్పివెయ్యడానికి బర్మాప్రభుత్వం నిశ్చయించింది. దీనివల్ల 3,500 మంది భారతీయులు నిరుద్యోగులగుదురు.

• • •

ఈ దఫానుండి ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు తాలూకా జిల్లాకేంద్రములలో మాత్రే జరుగును ఆసమయంలో భోజన, గృహవసతులు జిల్లావిద్యాధికార్లు కల్పించెదరట.

• • •

పాట్నాలో మాస్కో-ఏజంటు పార్టీ అనదగ్గ ట్యూడేపార్టీకి చెందిన, ప్రెస్ ఫొటోగ్రాఫర్ వకీల్రాయ్ పత్న్యారాజును హత్యచేయుటకు కుట్రతోకాల్చారు. చిన్న గాయాల్తో ప్రమాదంతప్పిపోయింది. కాంటకుడు ప్రజలదెబ్బలకు హాస్పిటల్లో మరణించాడు.

• • •

మద్రాసు కౌన్సిల్ సభ్యుడు, తమిళనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మంత్రి భక్తవత్సలం మేనమామ శ్రీ ముత్తురంగ మొదలియార్ 5 తేది మద్రాసులో మరణించిరి.

• • •

కలకత్తా వుత్తరభాగంలో వార్తలను ప్రచారం చేసే యంత్రాన్ని, వాలుగు పెట్టుకొన్నారు కమ్యూనిస్టు పంచమాంగదళంది కాబోలు!

• • •

జీవన వ్యయాన్ని బట్టి యివ్వబడుతున్న అలవెన్సును రద్దుచేసినందున 30 వేలమంది బర్మా ప్రభుత్వోద్యోగులు 7 తేది నుండి సమ్మెచేస్తున్నారు.

• • •

కాశ్మీర్ ప్రభుత్వానికి రోఖంగా, ద్రవ్యసహాయంగా కేనా 1947-48లలో 5,56,30000 లను భారతప్రభుత్వం అప్పు యిచ్చింది.

* * *

ప్రభుత్వంపై విద్రోహచర్యలు జరుప కుట్ర చేస్తున్నారనే ఆరోపణపై హిందూ మహాసభ, ఆర్. యస్. యస్. లకు చెందిన 8మందిని బొంబయి పోలీసు అరెస్టు చేసింది. కుట్రకు సంబంధించిన దాఖలాలుకూడా దొరికినవట.

* * *

రైల్వే ఫెడరేషన్ నాయకులు శ్రీప్రకాశ్ గురుస్వామిగార్లకు భారత రైల్వే మంత్రి మధ్యసంప్రదింపులు పూర్తిగాకముందే, కమ్యూనిస్టు ప్రోత్సాహంతో పడ్డవున్న రైల్వే కార్మికులు మార్చి 9 తేది నుండి సమ్మెచేయ నిర్ణయించుకొన్నారు. దక్షిణభారతదేశంలోవున్న 50 వేలమందిలో 33 వేలమంది కమ్యూనిస్టుల చేతులలోవున్నారట.

* * *

భారత వుపప్రధాని సర్దార్ పటేల్ యీనెల 23 తేది మద్రాసు వస్తున్నారు. 27 తేది సాయంత్రం బహిరంగసభ వుండును. 24 తేది తిరిగి పోవును.

• • •

తీర్పు తదనంతరం సావర్కర్ ఎర్రకోటలోనే వుండాలని ఆజ్ఞాపింపబడింది. కాని తర్వాత వెంటనే ఢిల్లీ వదలిపెట్టాలని వుత్తర్వు చేయబడింది. అందుచేత సావర్కర్ బొంబాయి చేరుకొన్నారు.

* * *

బెజవాడ గోపాలరెడ్డిగారు రాజీనామా ఇచ్చి, రాజ్యాంగపరిషత్తు సభ్యత్వానికి శ్రీ కళా వెంకటా్రవుగారికి అవకాశం కల్పించిరి.

లోకాభిరామాయణం
మొదటిపేజి కొరవ

లగాయతు బర్మాలోని భారతీయులకు మరెన్ని చిక్కులు రాగలవో ఊహింపజాలము.

మన పరిపాలకులవ్యాపింపజేసే కమ్యూనిస్టు వ్యతిరేక పద్ధతులను ఎదుర్కొనే విధానం ఇదేనా? సంస్థానాలనువిలీనంచేసి, ప్రజలనోరుమూయించి, పెట్టుబడిదార్లను ప్రోత్సహించి, కార్మికులకు అన్నవస్త్రాలబదులు లాఠీలు చూపించి ఇవంతా గాక ఇరుకు పాలవుతున్న రైతాంగానికి అన్యాయంచేసి ఇండియన్ యూనియన్లో పకడ్బందుగా ప్రజారాజ్యాన్ని నిర్వహించగలరా?

బర్మాలో భారతకాంగ్రెస్ జోక్యం అనవసరం, అన్యాయం.

• • •

నార్వేదేశానికి అపాయంకల్గితే తక్షణం అవసరమైన మిలిటరీ సహాయాన్నంతా ఇవ్వడానికి అమెరికా పూర్తిగాఅంగీకరించలేదట. ఇంతలో అమెరికాకోరినట్లు అట్లాంటిక్ ప్రాంతీకసమిద సంధికంపెడితే సోవియట్ మిలిటరీదెబ్బ సరిహద్దున పడిందేమనుకో-అని రష్యా బెదిరింపు. రెంటికిచెడిన రేవడగా నార్వే తయారైంది.

• • •

జపాన్లో హిరోషిమా, నాగసాకా నగరాలను నాశనంచేసిన మంచినిమ్మకాయంత ఆటంబాంబ్ లాంటి పవర్ చాలదనికాబోలు, అంతకంటె మించిన శక్తిగల గోళ్ళంలాంటి ప్రమాణం వుండే బాంబును అమెరికా మిలిటరీకి సంబంధించిన ఆటం పరిశోధకశాఖవారు కనిపెట్టినారట. ఏరంటేటి విజ్ఞానమో?

• • •

అమెరికాలోని ఉష్ణనిరసములకు ఇదేతీరా కారణం. ఎన్ని ఆటంబాంబులు తయారవుతుంటే అన్ని చెప్పుకోదానికి ఆటం పరిశోధక విజ్ఞానశాఖాధికారి పూనుకుంటున్నారో అని పత్రికలవారడిగితే, సర్వాబద్ధం అన్నారు అమెరికా అధ్యక్షుడైన ట్రూమన్. విజ్ఞానం విధ్వంసకశిఖరం ముట్టిన అమెరికా స్వరూపమది.

ఇక ఇటుచూడండి: చికాగో వాస్తవ్యురాలైన ఒక నీగ్రోస్త్రీ బాంతాక్ రైల్వేకంపెని వారి గాడీలోఎక్కితే తెల్లవారంతా కూర్చున్నచోట ఆమెకు ఆసనంలేదని తీసుకెళ్ళి వర్ణవారికి కేటాయించిన స్థానం చూపించడమైనది. నీగ్రోలపట్లచూపే ఈ ఆదరణను జిమ్-క్రౌ మర్యాద (!) అంటారు.

చట్టవిరుద్ధమైనది జిమ్-క్రౌ ఆదరణ. అందుకని సాహసించి ఇవతెల్లా తెల్లానీ అనే ఆ నీగ్రో సుందరి (వయస్సు 48) కంపెనీవారిమీద 50,000 అక్షరాలా యాభై వేల డాలర్ల పరిహారం కోరుతూ అభియోగం తెచ్చింది.

జాత్యహంకారం మిన్నుముట్టిన దుర్బుద్ధికి ఇది ఒక ఉల్లేఖన.

* * *

హాంకాంగ్‌లోని ప్రభుత్వాన్ని కూలద్రోయించేపని చేసినందుకని ఒక మనిషిని కఠినంగా దండించారు. దానికి బ్రిటిష్ అమెరికాలు ఆక్షేపణ సూచించినవి. దండన కఠినంగావుందని రష్యా అభిప్రాయం. ప్రస్తుత లోక నాటకంలో ఇదొక దృశ్యం.

వైద్యవిద్యా పరీక్షకు దరఖాస్తు వివరములు

1949 మార్చి నెలలో జరుగు వైద్య విద్యా పరీక్షలకు ఫిబ్రవరి 15వ తేదీలోగా పరీక్షార్థులు దరఖాస్తులను పంపుకొనవలసియున్నారు. ముఖ్యముగ నెల్లూరు కేంద్రమున జరుగు పరీక్షలకు రాగోరువారికి దరఖాస్తు ఫారములు పాఠ్యక్రమ పుస్తకములు మావద్ద లభించును.

వేటూరు
శ్రీనివాసాచార్యులు,
ఆరోగ్యభవనం - నెల్లూరు

ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభము!



క్రింది ప్రధాన కేంద్రములలో

విజయవాడ	మారుతీ	రాజమండ్రి	మినర్వా	మచిలీపట్టణం	బృందావన్
విజయనగరం	మినర్వా	ఏలూరు	పాండురంగా	బళ్ళారి	రాయల్
విశాఖపట్టణం	మినర్వా	గుంటూరు	రాధాకృష్ణ	కర్నూలు	చాంద్
కాకినాడ	క్రౌన్	తెనాలి	రత్నా	కావలి	శ్యామలా

Distributors for Andhra, Ceded and Nizam:

CHAMRIA TALKIE DISTRIBUTORS

Vijiawada — Guntakal — Secunderabad.

For Tamilnad Apply to:
SOBHANACHALA PICTURES LTD.,
TEYNAMPET, MADRAS

For Mysore:
TALLUM PICTURES CIRCUTT,
BANGALORE CITY

Printer Publisher & Managing Editor N. V. RamaNaidu ZaminRyot Power Press 170 Thipparajuvari St., Nellore.